





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 147 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 8 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 147 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 8 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




## ఏపీ అగ్నిమాపక శాఖకు

# కొత్త రూపు...

### ఆధునిక వాహనాలు, పరికరాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- అగ్నిమాపక శాఖ ఆధునికీకరణకు ప్రభుత్వం శ్రీకారం
- రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, పరికరాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో పెరుగుతున్న హై-రైజ్ భవనాలకు అనుగుణంగా ఆధునికీకరణ జరగాలన్న సీఎం
- ప్రజల ప్రాణాలను కాపాడటమే తొలి ప్రాధాన్యమని అధికారులకు స్పష్టం
- మొత్తం రూ.252.93 కోట్లతో శాఖను బలోపేతం చేసేందుకు ప్రణాళిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ బలోపేతం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. శాఖ ఆధునికీకరణలో భా గంగా మొత్తం రూ.252.93 కోట్లతో చేప ట్టిన ప్రణాళికలో తొలి దశగా, రూ.33.25 కోట్ల విలువైన నూతన వాహనాలు, అత్యా ధునిక పరికరాలను ముఖ్యమంత్రి చంద్రబా బు మంగళవారం ప్రారంభించారు. అమరావతిలోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన జెండా ఊపి కొత్త వాహనాలను సేవలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా అధికా రులు కొనుగోలు చేసిన పరికరాలు, వాహ నాల పనితీరును ముఖ్య మంత్రికి వివరిం చారు. తొలి విడతలో భాగంగా రూ.18 కోట్ల వ్యయంతో 25 అధునాతన అగ్నిమాపక శకటాలు, రూ.10 కోట్లతో హై ప్రెషర్ పంపులు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలు, రూ.2.49 కోట్లతో 50 అత్యవసర రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెస ర్లను ప్రభుత్వం సమకూర్చింది. కేంద్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా వినియోగిం చుకుని ఈ పరికరాలను అందుబాటులోకి తెచ్చిన అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమం లో సీఎం మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. రాజధానితో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎత్తైన భవనాల (హై-రైజ్ బిల్డింగ్‌లు) నిర్మాణం పెరుగుతున్నందున, వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ ఆధునిక పరికరాలను సమకూర్చుకోవాలని సూచించారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేదని, మళ్లీ అదే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సైతం సహాయం చేసిన ఘనమైన చరిత్ర మనకు ఉందని గుర్తుచేశారు. అన్ని సవాళ్లను అధిగమించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమర్థంగా

- మిగతా2లో



### కేరళలో ముగిసిన ప్రచార హోరు...

# రేపు పోలింగ్

- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలకు తెర
- వరుసగా మూడోసారి అధికారం కోసం పినరయి విజయన్, గెలుపుపై ధీమాతో యూడీఎఫ్
- ఈసారి కచ్చితంగా ఖాతా తెరుస్తామంటున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ
- ఏప్రిల్ 9న 2.71 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్న వైనం
- ప్రచార చివరి రోజున మూడు కూటముల భారీ రోడ్ షోలతో హోరెత్తిన కేరళ

- మిగతా2లో



## ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ

# శ్రేణుల ఆందోళన..

- ఆర్కే వీకెండ్ కామెంట్ కథనంపై వైసీపీ శ్రేణుల నిరసన
- ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం ముట్టడికి యత్నం
- మావిగన్ వివాదాన్ని పక్కదోవ పట్టించేందుకేనని విమర్శలు
- అపోలో ఆసుపత్రి రోగులకు తీవ్ర అసౌకర్యం

**పెన్ పవర్ డెస్క్:**ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్ బై ఆర్కే' కథనంపై వైసీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హైదరాబాదులోని ఏబీఎన్-ఆంధ్రజ్యోతి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత, ఏపీ

- మిగతా2లో

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి

- రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమన్న మంత్రి లోకేశ్
- ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేయాలని ఆదేశం
- ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీల పెట్టుబడుల గ్రౌండింగ్‌పై దృష్టి
- చిన్న, పెద్ద పరిశ్రమలు రెండూ సమానమేనని స్పష్టం చేసిన ప్రభుత్వం
- ఇప్పటివరకు 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించిన అధికారులు




**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.

రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు, వాటి ద్వారా కల్పించిన ఉద్యోగాలు, ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతిపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు రాష్ట్ర యువతకు వివిధ రంగాల్లో 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేము వాగ్దానం చేశాం. ఆ లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలి. నైపుణ్యం పోర్టల్

- మిగతా2లో

# గతంలో చేసిన తప్పే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- కూటమి ప్రభుత్వం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతను ఇస్తోందన్న ధర్మాన
- ఉత్తరాంధ్ర, రాయలసీమకు అన్యాయం జరుగుతోందని విమర్శ
- రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధాని చేశారని మండిపాటు



**పెన్ పవర్ డెస్క్:**అభివృద్ధి వికేంద్రీకరణే అసలైన ప్రజాస్వా మ్యమని, కూటమి ప్రభుత్వం కేవలం ఒకే ప్రాంతానికి ప్రాధాన్యతనిస్తూ ఉత్తరాంధ్ర, రాయలసీమలకు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. శ్రీకాకుళంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...

- మిగతా2లో



## ఈ రాత్రికి ఓ జాతి మొత్తం అంతమైపోతుంది...

### ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- ఇరాన్‌ను ఉద్దేశించి ట్రంప్ సంచలన వ్యాఖ్యలు
- ఒప్పందం కుదరకపోతే నాగరికత అంతమవుతుందని హెచ్చరిక
- ట్రూత్ సోషల్‌లో తీవ్రమైన పోస్ట్ చేసిన అమెరికా అధ్యక్షుడు
- పాలన మార్పుతో అద్భుతాలు జరగవచ్చని వ్యాఖ్య
- 47 ఏళ్ల దోపిడీ, అవినీతికి ఈ రాత్రితో ముగింపు అని పేర్కొన్న ట్రంప్

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో ఒప్పందానికి ఇరాన్ అంగీకరించని పక్షంలో తీవ్ర

- మిగతా2లో

## ఆదాయానికి మించిన ఆస్తులు...

### దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం ఆమె నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో భారీగా అక్రమాస్తులు బయటపడటంతో


- మిగతా2లో

## కాలేజీ విద్యలో మార్పులు, వేగంగా ఇళ్ల నిర్మాణం...

### అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

- ప్రభుత్వ పథకాల అమలుపై ఆర్టీజీఎస్ నుంచి సీఎం సమీక్ష
- 5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- కాలేజీ విద్యలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు
- ప్రమాదాల నివారణ, ప్రజా భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన
- అవేర్ 2.0 మొబైల్ యాప్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

- మిగతా2లో



# మా రెడ్ లైన్స్ దాటొద్దు...

### ట్రంప్ హెచ్చరికలకు ఘాటుగా బదులిచ్చిన ఇరాన్

- వెనక్కి తగ్గేది లేదంటూ ఇరాన్ తీవ్ర హెచ్చరిక
- ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పెరిగిన ఉద్రిక్తతలు
- ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ లక్ష్యాలపై దాడులు చేశామని ప్రకటన
- ప్రాంతీయ ఆయిల్, గ్యాస్ కేంద్రాలను ధ్వంసం చేస్తామని బెదిరింపు



**పెన్ పవర్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. అమెరికా విధించిన గడువు సమీపిస్తున్న వేళ, ఇరాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తమ 'రెడ్ లైన్స్' (హద్దులు) దాటితే తీవ్ర పరిణామాలు తప్పవని, తమ స్పందన మధ్యప్రాచ్యం దాటి విస్తరిస్తుందని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ స్పష్టం చేసింది. ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై బాలిస్టిక్, క్రూజ్ క్షిపణులతో పాటు డ్రోన్లతో దాడులు చేసినట్లు

### 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు



- మహిళలను కించపరిచేలా దిగజారుడు వ్యాఖ్యలు చేశారని ఫైర్
- 'మావిగన్' చర్చను పక్కదారి పట్టించేందుకే ఈ దాడి అని ఆరోపణ
- రాధాకృష్ణపై చర్యలు తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని డిమాండ్
- చంద్రబాబు, పవన్ మౌనాన్ని తప్పుబట్టిన వైఎస్ జగన్

- మిగతా2లో

## రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి

# అడుగు బయటపెట్టొద్దు..

### ఇరాన్‌లోని భారత పౌరులకు కేంద్ర ప్రభుత్వం కీలక సూచన

- ఈ రాత్రి ప్రపంచచరిత్రలో కీలక ఘట్టంలా నిలిచిపోతుందన్న ట్రంప్
- ఓ నాగరికత ముగిసిపోతుందని ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక
- ఇరాన్ లోని భారత పౌరుల పరిస్థితి పట్ల అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం
- తదుపరి 48 గంటల పాటు ఇళ్లకే పరిమితం కావాలని సూచన
- సైనిక స్థావరాలు, విద్యుత్ కేంద్రాలకు దూరంగా ఉండాలని స్పష్టం



## ఎడిటర్ వ్యూ

# ఆదాయానికి మించిన ఆస్తులు... దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఆమెను అదుపులోకి తీసుకున్నారు. శాంతిని విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఏప్రిల్ 21 వరకు రిమాండ్ విధించారు. దాంతో ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.మంగళవారం ఉదయం తాడేపల్లి, ఉండవల్లితో పాటు మొత్తం నాలుగు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. సుమారు ఆరు గంటల పాటు సాగిన ఈ సోదాల్లో విశాఖపట్నం ఎండాడలో ఒక విలాసవంతమైన ఫ్లాట్, తాడేపల్లి సమీపంలోని కుంచనపల్లిలో జీ౦2 భవనాన్ని గుర్తించారు. వీటితో పాటు 770 గ్రాముల బంగారు ఆభరణాలు, 3 కిలోల వెండి వస్తువులు, రూ.1.15 లక్షల నగదు, బ్యాంకు ఖాతాల్లో మరో రూ.3 లక్షలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం ఉన్నట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి.కాళింగిరి శాంతి గతంలోనూ పలు వివాదాలతో వార్తల్లో నిలిచారు. అక్రమాల ఆరోపణల కారణంగా గత ఏడాది జులై నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఆమె సస్పెన్షన్‌లో ఉన్నారు. హైకోర్టు ఆదేశాలతో ఇటీవలే ఆమెను విధుల్లోకి తీసుకున్నారు. మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పేరుతో ముడిపడి పలు ఆరోపణలు రాగా, వాటిని ఆమెతో పాటు విజయసాయిరెడ్డి కూడా ఖండించడం తెలిసిందే.

# ఏబీఎన్ ఆఫీస్ వద్ద వైసీపీ శ్రేణుల ఆందోళన..

- మొదటి పేజి తరువాయి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'మావిగన్' వ్యాఖ్యలపై ఏబీఎన్ ఆంధ్రజ్యోతి యజమాని, ప్రముఖ పాత్రికేయుడు రాధాకృష్ణ తన వీకెండ్ కామెంట్ లో విశ్లేషణ చేశారు. ఈ కథనం అటు ఏబీఎన్ ఛానల్ లో, ఇటు ఆంధ్రజ్యోతి దినపత్రికలో కొత్త పలుకు కాలమ్ లో ప్రచురితమైంది. ఇందులో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ క్యాడర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.ఏపీ మహిళలను అవమానించారంటూ రాధాకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మంగళవారం ఉదయం హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో ఉన్న ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ ఆఫీసును ముట్టడించేందుకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్ ఆఫీసు వద్ద ట్రాఫిక్ జామ్ అయింది. వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ వాహనాలను రోడ్డుపైనే పార్క్ చేయడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తప్పలేదు. సమీపంలోనే అపోలో ఆసుపత్రి ఉండడంతో చికిత్స కోసం వచ్చిన రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. పోలీసులు సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా వైసీపీ శ్రేణులు వినిపించుకోలేదు. నిరసనకారులు వైసీపీ నేత అంబటి రాంబాబు నేతృత్వంలో ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు తెలుస్తోంది.

# 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నాయకుల భార్యలను ఉద్దేశించి రాధాకృష్ణ అత్యంత అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించారని, ఇది మహిళలను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేవలం విమర్శ కాదని, మహిళల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేశారు.

**జగన్ ట్వీట్ ఇదే...!**

"రేపు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలను మీ భార్యలు కాదని చెబితే, మీరు దాన్ని నమ్మి, మీ సొంత భార్యలను అక్కచెల్లెళ్లుగా భావించి మరీ పెళ్లి సంబంధాలు చూసే స్థాయికి దిగజారిపోతారు. అంతగా వెన్నెముకలేని నాయకులు వైసీపీలో ఉన్నారు!" అంటూ వేమూరి రాధాకృష్ణ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో వ్యాఖ్యానించారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించడం, వారిని రాజకీయ చర్చల్లోకి లాగడం విమర్శ కానే కాదు. ఆ వ్యాఖ్యలు మహిళలను అవమాన పరచడమే కాకుండా, వారిని కించపరిచేలా చేసిన దాడిగానే భావించాలి. ఎలాంటి వివక్ష పూరిత జర్నలిజం చేస్తున్నారన్నదానిపై ఈ వ్యాఖ్యలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవి మహిళలను అవమానించడానికే కాదు, ప్రజల్లో 'మావిగన్ ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం.

'మావిగన్ ప్రతిపాదనను రాజకీయంగా ఎదుర్కోలేక, చంద్రబాబు, ఆయనకు అనుకూలంగా ఉన్న మీడియా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దీంట్లో భాగంగా తప్పుడు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు కూడా దిగారు. మేము శాంతియుతంగా నిరసనలు చేపట్టి, రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాం. ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా హింసకు పాల్పడకుండా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అత్యంత సంయమనంతో వ్యవహరించారు. ఈ జుగుప్సాకర వ్యాఖ్యలను ఖండించకుండా, చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం, మహిళల పట్ల వారికి ఉన్న అవమానకర ధోరణిని, ద్వేషభావాన్ని చూపిస్తోంది. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాధ్యతారహిత, విషపూరిత వ్యాఖ్యలను సమర్థించిన నాయకుల వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జగన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# కాలేజీ విద్యలో మార్పులు, వేగంగా ఇళ్ల నిర్మాణం...

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా భావిస్తున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికతో, వేగంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోవడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరి, వారిలో సంతృప్తి కలిగించేలా సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని ఆయన అన్నారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**ఇళ్ల నిర్మాణం, ఇసుక సరఫరాపై కీలక ఆదేశాలు**

ఈ ఏడాది మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలన్నారు. ఇళ్ల నిర్మాణంతో పాటు, ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. సర్వే ప్రకారం సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి వీలైనంత త్వరగా స్థలాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఇక, వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే నిల్వలు పెంచుకోవాలని చెప్పారు. ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నందున, రవాణా పేరుతో రీచ్‌ల వద్ద, స్టాక్ యార్డుల వద్ద అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా కఠిన నిఘా ఏర్పాటు చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కాలేజీ విద్యలో సమూల మార్పులు**

రాష్ట్రంలో కాలేజీ విద్యను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పటిష్ఠం చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. కాలేజీ విద్యలో రీ-ఓరియెంటేషన్ తీసుకురావాల్సిన అవసరం ఉందని, దీనిపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీలతో నిరంతరం అనుసంధానమవుతూ, సాంప్రదాయ కోర్సులతో పాటు పరిశ్రమల అవసరాలకు తగిన డిమాండ్ ఉన్న కొత్త కోర్సులను ప్రవేశపెట్టేలా కరిక్యులమ్‌ను రీ-స్ట్రక్చర్ చేయాలన్నారు. విశ్వవిద్యాలయాల ర్యాంకింగులు మరింత మెరుగుపడాలని, విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీతో పాటు ఇతర యూనివర్సిటీలు కూడా ఈ దిశగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్యామండలి (హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్) మరింత చురుగ్గా వ్యవహరించాలని చెప్పారు.

**ప్రజా భద్రతకు పెద్దపీట.. ప్రమాదాల నివారణపై దృష్టి**

మధ్యాహ్న భోజన పథకం అమలులో ఎలాంటి ఫిర్యాదులకు తావుండకూడదని సీఎం స్పష్టం చేశారు. క్రీడల ప్రోత్సాహానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) తన కార్యకలాపాలను పెంచాలని, 5కే రన్ వంటి కార్యక్రమాలతో యువతలో ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను కఠినంగా అమలు చేయడానికి ముందు, హెల్మెట్ వాడకం ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు వేలాడటం వల్ల జరుగుతున్న అగ్ని ప్రమాదాలను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని గట్టిగా హెచ్చరించారు.

**పిడుగుపాటు హెచ్చరికలు... అవేర్ 2.0 యాప్ ఆవిష్కరణ**

పిడుగుపాటు వల్ల ప్రజల ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముందస్తు హెచ్చరికలు పంపుతున్నా, మరణాలు సంభవించడంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. టెక్నాలజీని వినియోగించడంతో పాటు, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఫలానా టవర్ లొకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియజేసే వ్యవస్థను పరిశీలించాలని ఆదేశించారు. సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన 'అవేర్ 2.0' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి

- మొదటి పేజి తరువాయి

తరహాలోనే, ఆధార్ లేదా కేవైసీ అనుసంధానంతో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేసేందుకు ఒక బలమైన వ్యవస్థను రూపొందించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ దృష్టిలో చిన్న పరిశ్రమలు, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమేనని, ఉద్యోగాల కల్పనే తమకు అత్యంత ముఖ్యమని ఆయన తేల్చిచెప్పారు. పెట్టుబడుల గ్రౌండింగ్‌పై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. దీనిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు.పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను సింగపూర్, దుబాయ్ కంటే సులభతరం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. "పరిశ్రమలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు, నిరభ్యంతర పత్రాలను (ఎన్వోసీ) మ్యాపింగ్ చేసి, వాటి పురోగతిని పర్యవేక్షించేందుకు ఒక ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి కార్యరూపం దాల్చేలా చూడాలి" అని ఆదేశించారు.

ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ)ను మరింత బలోపేతం చేయాలని, ప్రతి శాఖ ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు ఒక సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌ను నియమించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ పార్కులు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి పవర్ బ్యాంకింగ్ వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ అగ్నిమాపక శాఖకు కొత్త రూపు...

- మొదటి పేజి తరువాయి

సద్వినియోగం చేసుకుని అగ్నిమాపక శాఖను మరింత బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గతంలో చేసిన తప్పే చంద్రబాబు మళ్లీ చేస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

ఆయన ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో హైదరాబాద్‌పైనే నిధులు కుమ్మరించడం వల్ల ఏపీకి నష్టం జరిగిందని, ఇప్పుడు అమరావతి విషయంలో చంద్రబాబు మళ్లీ అదే తప్పు చేస్తున్నారని హెచ్చరించారు. శ్రీకృష్ణ కమిటీ సూచనలను పెడచెవిన పెట్టడం సరికాదన్నారు. నిపుణుల కమిటీ నివేదికలను కాదని, రాజ్యాంగ విరుద్ధంగా అమరావతిని శాశ్వత రాజధానిగా మార్చారని ఆరోపించారు. దీని కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి చట్ట సవరణ చేయించారని పేర్కొన్నారు. 80 ఏళ్ల వయసులో కూడా ఉత్తరాంధ్ర ప్రజలు వలస వెళుతున్నారని ధర్మాన ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. రూ. 3.30 లక్షల కోట్ల బడ్జెట్‌లో శ్రీకాకుళం ప్రాజెక్టులకు రూ. 1,000 కోట్లు కూడా ఇవ్వరా? అని ప్రశ్నించారు.అమరావతి మౌలిక వసతులకే రూ. 2 లక్షల కోట్లు కావాలని, అది పూర్తి కావడానికి 50 ఏళ్లు పడుతుందని స్వయంగా సీఎం చెబుతున్నారని విమర్శించారు. అన్ని ప్రాంతాలను సమానంగా చూడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని అన్నారు.

# రాబోయే 48 గంటలు ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టొద్దు..

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్‌లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది.రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి. "తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు" అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్‌లో ఉండాలని కోరింది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ రాత్రికి ఇరాన్ జాతి మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కూడా ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. ఇరాన్‌లో ఉన్న విద్యార్థులు, వ్యాపారులు, యాత్రికులు సహా భారతీయులందరి భద్రతకే తమ ప్రథమ ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అత్యవసర సహాయం కోసం రాయబార కార్యాలయం 24 గంటలూ పనిచేసేలా ప్రత్యేక మొబైల్ నంబర్లను (o989128109115, o989128109102, o989128109109, o989932179359) అందుబాటులోకి తెచ్చింది. అలాగే ఎశీఅర్.వప్త్రథుఅఏఎము.స్త్రశీజ.ఱఅ ఈ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చని తెలిపింది. పరిస్థితి వేగంగా మారే అవకాశం ఉన్నందున, పౌరులందరూ అధికారిక ప్రకటనలను నిరంతరం గమనిస్తూ ఉండాలని విజ్ఞప్తి చేసింది.

# కేరళలో ముగిసిన ప్రచార హోరు... రేపు పోలింగ్

కేరళ అసెంబ్లీ ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. మూడు వారాలకు పైగా సాగిన ఈ ఉత్కంఠభరిత రాజకీయ యజ్ఞం ముగియడంతో రాష్ట్రమంతా ఇప్పుడు ఏప్రిల్ 9న జరిగే పోలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రచార పర్వం ముగియడంతో ఇక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోనున్నాయి.

ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కేరళ వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు భారీ రోడ్ షోలు, డప్పు చప్పుళ్లు, రంగురంగుల ఊరేగింపులతో హోరెత్తించారు. తమ అభ్యర్థే గెలవబోతున్నారన్న ధీమాతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఈ చివరి ఘట్టం ప్రత్యేకత. ఇది కేరళ రాజకీయ సంస్కృతికే ప్రత్యేకం అనదగ్గ రీతిలో, ఒక భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది. చట్టప్రకారం నాయకులందరూ తమ తమ నియోజకవర్గాలకు తిరిగి వెళ్లి, పోలింగ్‌కు ముందు చివరి వ్యూహాలపై దృష్టి సారిస్తారు. ఆ తర్వాత గురువారం (ఏప్రిల్ 9) అసలైన సమరానికి తెరలేస్తుంది. రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) బటన్ నొక్కి, తమ తీర్పును వెలువరించనున్నారు.ఈ ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చారిత్రక విజయంపై కన్నేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి కేరళ రాజకీయాల్లో అపూర్వమైన రికార్డు సృష్టించాలని ఆయన భావిస్తున్నారు. అభివృద్ధి, కొనసాగింపు నినాదాలతో ఎల్డీఎఫ్ ప్రజల ముందుకు వెళ్లింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మాత్రం గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. వయనాడ్‌లో ప్రచారం చేసిన ప్రియాంక గాంధీ, ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందని, సునాయాసంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.

మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి కేరళలో తమ ఉనికిని బలంగా చాటాలని చూస్తోంది. 2021లో ఒక్క సీటు కూడా గెలవని ఆ పార్టీ, ఈసారి కచ్చితంగా ఖాతా తెరవడమే కాకుండా, పలు స్థానాలు గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి, పినరయి విజయన్ వంటి నేతల మధ్య జరిగిన వాడీవేడీ మాటల యుద్ధం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

# ఈ రాత్రికి ఓ జాతి మొత్తం అంతమైపోతుంది...

## ఇరాన్ ప్రజలను దేవుడే కాపాడాలి: ట్రంప్

- మొదటి పేజి తరువాయి

పరిణామాలు తప్పవని హెచ్చరించారు. "ఈ రాత్రికే ఓ నాగరికత మొత్తం అంతమైపోతుంది, మళ్లీ తిరిగి తీసుకురాలేని విధంగా అంతరించిపోతుంది" అని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో 'సంపూర్ణ పాలన మార్పు' జరిగి, వివేకవంతులైన, కొత్త ఆలోచనాపరులు అధికారంలోకి వస్తే విప్లవాత్మకమైన అద్భుతాలు కూడా జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. "ఏం జరుగుతుందో ఎవరికి తెలుసు?" అని ప్రశ్నించారు.ప్రపంచ సుదీర్ఘ, సంక్లిష్ట చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటని ట్రంప్ అభివర్ణించారు. 47 ఏళ్ల దోపిడీ, అవినీతి, మరణాలకు ఈ రాత్రితో ముగింపు పడుతుందని ఆయన పేర్కొన్నారు. "గొప్ప ఇరాన్ ప్రజలను దేవుడు ఆశీర్వదించాలి" అంటూ తన పోస్ట్‌ను ముగించారు. ట్రంప్ చేసిన ఈ తీవ్రమైన హెచ్చరిక వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటనే దానిపై అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

# మా రెడ్ లైన్స్ దాటొద్దు...

- మొదటి పేజి తరువాయి

ఐఆర్జీసీ ప్రకటించింది. సౌదీ అరేబియాలోని రెండు అమెరికన్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లపై, ఇజ్రాయెల్ సైనిక సామగ్రి రవాణా చేస్తున్న ఓడపై కూడా కచ్చితమైన దాడులు చేశామని తెలిపింది. పౌర లక్ష్యాలపై తాము దాడి చేయబోమని, కానీ తమ పౌర సదుపాయాలపై దాడులు జరిగితే మాత్రం వెనక్కి తగ్గేది లేదని, ప్రతీకారం తీర్చుకుంటామని తేల్చిచెప్పింది.


మధ్యప్రాచ్యం ప్రాంతంలోని ఆయిల్, గ్యాస్ సౌకర్యాలను సంవత్సరాల తరబడి పనిచేయకుండా నాశనం చేయగలమని కూడా ఇరాన్ బెదిరించింది. అమెరికా మిత్రదేశాల విషయంలో ఇప్పటివరకు తాము సంయమనం పాటించామని, ఇకపై ఆ నియంత్రణలు ఉండవని స్పష్టం చేసింది. మంగళవారం తన సోషల్ మీడియా ఖాతాలో ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ రాత్రికి ఒక నాగరికత అంతరించిపోతుంది. అది తిరిగి ఎప్పటికీ పునరుద్ధరించబడదు. అలా జరగాలని నేను కోరుకోవడం లేదు, కానీ బహుశా అదే జరుగుతుంది," అని పేర్కొన్నారు. ఇరాన్‌లో సంపూర్ణ పాలన మార్పు జరగనుందని, వివేకవంతులైన నేతలు అధికారంలోకి వస్తే అద్భుతాలు జరగవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. "ప్రపంచ చరిత్రలోనే ఇది అత్యంత కీలకమైన క్షణాలలో ఒకటి. 47 ఏళ్ల ఇరాన్ దోపిడీ, అవినీతి, మరణాలకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది" అని ట్రంప్ అన్నారు.

ట్రంప్ హెచ్చరికలకు ఇరాన్ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బకాయి మాట్లాడుతూ.. "పశుబలం ప్రదర్శించే తర్కం ఓడిపోవడం ఖాయం. మా నాగరిక దేశ సంస్కృతి, తర్కం, విశ్వాసాల శక్తి కచ్చితంగా గెలుస్తుంది. మా హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి మా సర్వశక్తులూ ఒడ్డుతాం. ఇరాన్ గెలుస్తుంది," అని ఆయన ధీమా వ్యక్తం

చేశారు.హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని, కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు గడువు విధించిన నేపథ్యంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇరాన్ ఆయిల్ ఎగుమతుల్లో 90 శాతం జరిగే ఖర్గ్ దీవిపై అమెరికా దాడులు చేసింది. గతంలో ఈ దీవిపై బాంబులు వేస్తామని ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే.

# పది వేల్యూషన్ కి హాజరుకాని ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు





O/o District School Educational Officer (FAC)
Alluri Sitarama Raju District
Date: 06.04.2026

SHOW CAUSE

Sub: School Education Department – ASR District – SSC Spot Valuation Camp- March 2026 - Certain Teachers are not attended the duties of Special Assistant / Assistant Examiner / Chief Examiner- Disobedience of the orders and negligence of the duties. Explanation is called for-Reg.
Ref: SPOT Valuation Orders generated in the LEAP app dt: 02.04.2026 to 06.04.2026

** ** **

In the above reference cited, Spot Valuation orders were issued to the eligible teachers through the LEAP APP by the Commissioner of School Education, AP, Mangalagiri for valuation of the SSC Public Examination March 2026 which is schedule to be conducted from 06.04.2026 to 15.04.2026 in the CAH School, Talarisingi, Paderu.

Further, certain teachers **Special Assistant / Assistant Examiner / Chief Examiner are not attended the Spot Valuation duties on 06.04.2026 at CAHS, Talarisingi, Paderu.** It shows the Disobedience of the orders and negligence of the duties. Further, Mandal Educational Officers and Head Masters Concerned are strictly instructed that, take immediate action towards to report the following teachers before the Camp Officer, SSC Spot Valuation, April-2026, at CAH School, Talarisingi, Paderu on 07.04.2026 at 08.00 AM without fail.

Therefore, the following individuals are instructed to report before the **Undersigned on 07.04.2025 along with their explanation. The Mandal Educational Officers & Head Masters Concerned are strictly instructed to relieve the following teachers and not to join in the Concerned School without approval of the District Educational Officer, ASR District.** If they failed to attend the duties and non-submission of the explanation to the **undersigned on 07.04.2026 before 09.00 AM strict action will be taken against both the Mandal Educational Officers & Head Masters** Concerned and individuals as per the rules in vogue.

Encl: List Enclosed

District School Educational Officer (FAC)
Alluri Sitarama Raju District

To
The individuals through Mandal Educational Officers Concerned.
The Head Masters concerned.
Copy to
The Deputy Director, ITDA, Paderu for information.
The Deputy Educational Officers Concerned.

**వై రామవరం, పెన్ పవర్,ఏప్రిల్ 7 :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వేల్యూషన్ కు పాడేరు హాజరుకాని ఉపాధ్యాయులకు డి ఈ ఓ, షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

10 పరీక్షలు వేల్యూషన్కు హాజరుకాని ఉపాధ్యాయులు పోలవరం,పాడేరు జిల్లా ల నుండి 112 మంది ఉపాధ్యాయులు ఉన్నారని డీఈవో సర్కులర్ లో తెలిపారు. ఈ జిల్లాలలో పదవ తరగతి సీబీఎస్సీ సిలబస్ బోధించలేదని, తెలుగు మీడియంలోనే బోధించామని, పేపర్ వ్యాల్యూషన్ కు ఇంగ్లీష్ మీడియం ఇచ్చారని ఈ కారణం చేతనే చాలామంది ఉపాధ్యాయులు హాజరు కానట్లు తెలిసింది. పోలవరం జిల్లా నుండి పాడేరు వెళ్లాలంటే 250 కిలోమీటర్లు దూరం ఉందని, పరీక్షా పేపర్లు దిద్దే కేంద్రం వద్ద మంచినీటి,వసతి సౌకర్యం,భోజన సదుపాయాలు లేవని ఉపాధ్యాయులు తెలిపారు. వై రామవరం మండలంలో యార్లగడ్డ ఆశ్రమం ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ వెలుగురి నాగమణి, వై. రామవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి జీ.సత్యనారాయణ సోషల్ అసిస్టెంట్, పల్లాల గోపాలరావు ఫిజిక్స్, గుర్తేడు ఆశ్రమ ఉన్నత పాఠశాల నుండి మురళీ రామకృష్ణ సోషల్ అసిస్టెంట్లు ఉన్నారు. షోకాజ్ నోటీసుకు వెంటనే సమాధానం ఇవ్వాలని, లేనియెడల ఎంఈఓ, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, హాజరు కాని ఉపాధ్యాయునిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని నోటీసులో పేర్కొన్నారు.




# పడవ రేవు బహిరంగ వేలం పాట



**కూనవరం,పెన్ పవర్,ఏప్రిల్ 7.**గోదావరి వారధిపై పడవ రేవు 2026,2027సం సంబంధించి ఈనెల శుక్రువారం10వతేదీన పోలవరం జిల్లా కూనవరం మండలం,కూనవరం గ్రామపంచాయతీ మరియు ఏలూరు జిల్లా వేలూరుపాడు మండలం,రుద్రంకోట గ్రామపంచాయతీలకు మధ్య ఉన్న గోదావరి వారధిపై పడవ రేవు బహిరంగ వేలం పాట. ఎంపీడీవో,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్,పంచాయతీ కార్యదర్శి రెండు మండలాల అధికారుల సమక్షంలో జరుగుతుంది.పత్రికా ప్రకటన ద్వారా కూనవరం పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ ఎంపీడీవో ఎంవివి జగన్నాధరావు,పంచాయతీ కార్యదర్శి రాజబాబు తెలిపారు.

## ఎస్సై సుబ్రహ్మణ్యం కు శు భాకాంక్షలు తెలిపిన సువర్ణ రాజు.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7.**
గోపాలపురం ఎస్సైగా సుబ్రహ్మణ్యం దేవరపల్లి నుండి బదిలీపై వచ్చారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు స్థానిక జన సైనికులతో కలిసి వచ్చి ఎస్ఐ సుబ్రహ్మణ్యంను మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ మండలంలో పలు భూ సమస్యలు ఉన్నాయని వాటికి సంబంధించి అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని గత పది నెలల కిందట స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసామన్నారు. ముఖ్యంగా సాగిపాడు గ్రామంలో ఉన్న స్మశాన వాటికను ఒక వ్యక్తి ఆక్రమించుకున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సుబ్రహ్మణ్యం గోపాలపురంలో పనిచేసిన అనుభవం ఉన్న నేపథ్యంలో ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ బాధితులకు అండగా ఉండి సత్వర న్యాయం చేయాలని సుబ్రహ్మణ్యం ను సువర్ణరాజు కోరారు. ఆయన వెంట జన సైనికులు పోసిన గణపతి, పోతిరెడ్డి పెద్దబాబు, గంట రోజు ఉమామహేశ్వరరావు, పగడాల మల్లిబాబు, ప్రగడ రాంబాబు, శ్రీను, సత్యనారాయణ తదితరులు సువర్ణ రాజు వెంట ఉన్నారు.

# వైసీపీని వీడి జనసేనలోకి..




**కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే బత్తుల..**

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 7:** వైసీపీని వీడి జనసేనలోకి చేరిన దోసకాయలపల్లి గ్రామానికి చెందిన వంద మంది వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో జనసేన పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా వారికి రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కండువా చేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి 15 సంవత్సరాల పాటు కచ్చితంగా కూటమి ఉంటుందని వైసీపీ ఎక్కడ నిలవదని పవన్ కళ్యాణ్ ఆశాయ సాధనాలకు పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసే వైద్య సేవలు అందించాలి



- జిల్లా మలేరియా అధికారి
- డాక్టర్ క్రాంతి కుమార్

**అత్తిలి, పెన్ పవర్, ఏప్రిల్ 7:**విధుల పట్ల అలసత్వం అసలు సహించబోమని, అంకితభావంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వి. క్రాంతి కుమార్ ఆశ కార్యకర్తలకు సూచించారు.
మంగళవారం అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన ఆశ డే నెలవారీ సమీక్ష నిర్వహించారు . ఈ సమావేశానికి డీఎంవో డాక్టర్ క్రాంతికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ఆశల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అందాల్సిన వైద్య సేవలు, చిన్నారులకు ఇవ్వాల్సిన వ్యాధి నిరోధక టీకాలు వందశాతం పూర్తి చేయాల్సిన బాధ్యత ఆశలదేనని స్పష్టం చేశారు. కిల్కరి సేవల ప్రాధాన్యతను కూడా వివరించారు.లేబొరేటరీ రికార్డులను పరిశీలించిన ఆయన, రెగ్యులర్ ఫీవర్ సర్వే నిర్వహణ, గృహాల్లో దోమల లార్వా గుర్తింపు--తొలగింపు చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీ శానిటేషన్ సిబ్బందితో సమన్వయం చేసుకుని యాంటీ లార్వల్ స్ప్రేయింగ్, నీటి క్లోరినేషన్ పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆదేశించారు.అందిస్తున్న సేవలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని, ఫ్రైడే డ్రైడే, వెక్టర్ కంట్రోల్, హైజీన్ కార్యకలాపాల్లో హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ కె. నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ జి. ప్రమీలరాణి, హెచ్వి ఎ. అమ్మాజీ, ఎంఎల్హెచ్పీ, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం .






**వ్యాపారవేత్తలు, యువత ముందుకు రావాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 07:**జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మంగళవారం తాడేపల్లిగూడెం నిట్ కాలేజీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారితో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను అధికారులు వివరించారు. ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి, సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలను వివరించారు.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతం చాలా సంవత్సరాలుగా వ్యాపార చైతన్యానికి కేంద్రంగా ఉందన్నారు. ఉల్లి, పండ్ల వ్యాపారం వంటి రంగాల్లో ఈ ప్రాంతం రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ స్థానంలో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇతర రాష్ట్రాలు మరియు విదేశాల నుంచి కూడా వ్యాపార కార్యకలాపాలు ఇక్కడ జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారని, పెద్ద స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుగా మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. యువతకు అవకాశాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా, స్థానికంగా క్రీడా మరియు విద్యా వసతుల అభివృద్ధి కోసం స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అభినందించారు. జిల్లాలో భూమి ధరలు అధికంగా ఉండటం పరిశ్రమల స్థాపనకు ఒక సవాలుగా ఉన్నప్పటికీ, పరిశ్రమలు పెరిగితే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు.
హార్టికల్చర్, ఫ్లవర్ రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపారవేత్తలు తమ అనుభవాన్ని యువతతో పంచుకోవాలన్నారు.
తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఉన్న వ్యాపారవేత్తలు, యువత, పరిశ్రమల ప్రతినిధులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ సమావేశం లక్ష్యం అన్నారు. కొత్త పరిశ్రమలు స్థాపించడానికి ముందు మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాపారవేత్తలు తమ అనుభవాన్ని తదుపరి తరం యువతకు పంచి, వారిని ప్రోత్సహించాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు భూమి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తక్కువ ధరలకు భూమిని అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తాం అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, మౌలిక వసతులపై స్వయంగా నేనే ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం, వ్యాపారవేత్తలు మరియు యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాపారవేత్తలు సంపాదించిన నిధులను తిరిగి పెట్టుబడిగా మార్చి కొత్త పరిశ్రమలు స్థాపించాలని పిలుపునిచ్చారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా పరిశ్రమలను ప్రోత్సహించి, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. తాడేపల్లిగూడెంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను విపులంగా వివరించారు.
ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసి జెడ్.ఎం అబ్దుల్ రహీం, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ రాజరాజేశ్వరి, స్థానిక పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వేత్తలు, రైతులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల పెంపుదలపై జలధార వేగవంతం

- 100 రోజుల ప్రణాళికతో నీటి భద్రత లక్ష్య సాధనకు చర్యలు
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఏప్రిల్ 7:**రాష్ట్ర ప్రభుత్వం భూగర్భ జలాల స్థాయిని పెంచే దిశగా చేపట్టిన జలధార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కే. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జలధార అమలుపై సమన్వయ శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్‌తో కలిసి నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.పోలవరం జిల్లాలో ప్రస్తుతం సగటు 8 మీటర్లలో ఉన్న భూగర్భ జలాల స్థాయిని 3 మీటర్లకు తీసుకురావడం ప్రధాన లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామాల వారీగా చేపడుతున్న పనులు భూగర్భ జలాల మెరుగుదలకు దోహదం చేయాలని సూచించారు. అనంతపురం జిల్లాలో అమలైన సైంటిఫిక్ విధానాలు, సమ్మర్ యాక్షన్ ప్లాన్, ఫీడర్ ఛానల్స్ నిర్వహణ, క్యాచ్‌మెంట్ ఏరియా అభివృద్ధి వంటి ఉత్తమ పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించినట్లు కలెక్టర్ తెలిపారు. “నీటి భద్రత -- సాగునీటి సంఘం బాధ్యత” అనే నినాదంతో ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పారు.

ఏప్రిల్ 15 నాటికి గ్రామ స్థాయిలో పనులను గుర్తించి మండల స్థాయిలో ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన లేకుండా ప్రతిపాదనలు పంపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామాల్లో నీటి సంరక్షణ, వాటర్ బడ్జెటింగ్, చెరువుల పునరుద్ధరణ, కాలువల పూడికతీత, ఫీడర్ ఛానల్స్ శుభ్రపరచడం, చెరువుల అనుసంధానం వంటి పనులను సమగ్రంగా చేపట్టాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు నీటి ప్రవాహ మార్గాలను గుర్తించి సీజన్ వారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.డ్వామా ద్వారా పనిదినాలను గుర్తించి, వేతనదారుల డేటాను సిద్ధం చేయాలని, వ్యవసాయం, ఉద్యానవనం, చేపల శాఖలు, గ్రామీణ జల వనరుల శాఖలు సమన్వయంతో యాక్షన్ ప్లాన్లు రూపొందించాలని తెలిపారు. వర్షపు నీటి వినియోగం, రేన్ వాటర్ హార్వెస్టింగ్ చర్యలను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు.జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేసి, రోజువారీ యాక్షన్ ప్లాన్‌ను క్షేత్రస్థాయి అధికారులకు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల పురోగతిని యాప్‌లో నిరంతరం నమోదు చేయాలని, ఇందుకు ఫీల్డ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో సాగు నీటి అందుబాటును 100 శాతం పెంపుతో పాటు భూగర్భ జలాల స్థాయిని 8 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకురావడం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, డ్వామా పీడీ, వ్యవసాయ, ఉద్యానవన, గ్రామీణ జల సరఫరా, అటవీ శాఖల అధికారులు, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.






- ఉపాధి కల్పన పేరుతో రూ.25 కోట్లకు టోకరా పెట్టిన సత్య ఎంటర్ప్రైజెస్
- నిందితులను అరెస్టు చేయాలని బాధితులు డిమాండ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:**ఇంటి వద్దనే ప్యాకేజింగ్ రంగంలో ఉపాధి కల్పిస్తామని వద్ద నుండి కోట్ల రూపాయలు వసూలు చేసి బోర్డు తిప్పేసిన నిందితులను అరెస్టు చేయాలని బాధిత మహిళలు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. రాజమండ్రి కేంద్రంగా ఆరు నెలల క్రితం సత్య ఎంటర్ప్రైజెస్ అనే సంస్థను సాయి అనే వ్యక్తి అతని భార్యతో కలిసి ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా స్వయం ఉపాధి మెటీరియల్, చిన్నపాటి యంత్ర పరికరాలు అందజేసి ఉత్పత్తులను బై బ్యాక్ తీసుకుంటామని నమ్మించినట్లు మహిళలు వాపోయారు. ప్రాంతాల వారిగా మేనేజర్లను నియామకం చేసుకొని మేనేజర్ల ద్వారా రూ.5000 నుంచి రూ .5 లక్షల వరకు డిపాజిట్లు సేకరించి సుమారు మూడు వేల మంది నుంచి డిపాజిట్లు రూ 25 కోట్ల రూపాయల వరకు సేకరించినట్లు మహిళలు తెలిపారు. పోలీస్ కేసు నమోదు చేయాలని, దర్యాప్తు చేయాలని, నిందితులను అరెస్టు చేయాలని, తాము చెల్లించిన మొత్తాన్ని తిరిగి ఇప్పించాలని నినాదాలు చేశారు. రాజమండ్రి తో పాటు తణుకు, రావులపాలెం, కాకినాడ ,పెనుగొండ ,భీమవరం ప్రాంతాల్లో కూడా మేనేజర్ల ని ఏర్పాటు చేసుకొని మహిళలను మోసగించి , కోట్ల రూపాయలు దోసుకున్నట్లు వాపోయారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయల్లో గ్రీవెన్స్ కు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేశామని, క్రింది స్థాయి అధికారులలో స్పందన లేదని, మోసపోయిన తమకు న్యాయం జరగకపోగా, బాధిత మహిళల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులకు అధికార పార్టీ రాజకీయ నాయకుల మద్దతు ఉందని, కూటమి ప్రభుత్వంలో మహిళలకు న్యాయం దక్కడం లేదని అన్నారు. ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న మహిళల వద్దకు సి. ఐ. వి .ఎ రావు వచ్చి నిందితులపై కేసు కట్టామని, విచారణ చేస్తున్నామని, నిందితుల సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# తొర్రేడు లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:**రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆన్నారు. మంగళవారం తొర్రేడు గ్రామంలో సచివాలయం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ కృషితో కేంద్రం నిర్ణయించిన మంచి మద్దతు ధరతో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు కనీస గిట్టుబాటు ధర కల్పించకుండా, మిల్లులకు తోలిన ధాన్యానికి సొమ్ములు చెల్లించకుండా నెలల తరబడి కాలయాపన చేసి రైతులను దగా చేసిందన్నారు. రైతు వద్ద నుండి ధాన్యాన్ని మిల్లుకు చేర్చిన 48 గంటల లోపు సొమ్ములు రైతులు ఖాతాలోకి చేరుతున్నాయని తెలిపారు. రైతులు వరికి ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు అందించే విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ముళ్లపూడి వెంకటరమణ, వ్యవసాయ సహాయ సంచాలకులు కే.సూర్య రమేష్, ఎమ్మార్వో శ్రీనివాస్, కురుకూరి కిషోర్, కొత్తపల్లి సత్యనారాయణ, దండమూడి బాపినీడు, సొసైటీ సీఈఓ కొడవలి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిన జాహ్నవి, మద్దుకూరి లక్ష్మణ్, సుంకవల్లి చిన్నారి, మద్దూకూరి నరసింహ రావు, దండమూడి రఘుబాబు, పోలిన సూరిబాబు, గెడ సత్యనారాయణ, దాసరి గురుప్రసాద్, మొగలపు శ్రీనివాస్, పాలడుగుల గాంధీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:**రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రబీ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కొండేపూడి బ్యాంక్ చైర్మన్ కాంద్రు శేఖర్ అన్నారు. మంగళవారం మండలంలోని చినకొండెపూడి రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి నిర్దేశించిన మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చైర్ పర్సన్ పప్పుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమైన జీవితానికి పది సూత్రాలు



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికార్లు డాక్టర్ ఎమ్ . శైలజా రాణి మరియు డాక్టర్ ఆర్ . జగదీష్ కృష్ణ ఆధ్వర్యంలో “ప్రపంచ ఆరోగ్య దినోత్సవం” నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ కృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ”ఆరోగ్యం కోసం అందరూ ఏకమవుదాం- విజ్ఞానానికి మద్దతు పలుకుదాం”అనే నినాదాన్ని రూపొందించి ఆరోగ్యం గురించి ప్రపంచ దేశాలన్నీ కలిసి పని చేయాలని పిలుపు నివ్వడంజరిగిందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని, మూఢనమ్మకాల్ని రూపుమాపాలని తద్వారా ప్రజారోగ్య మెరుగుపడుతుందని చెప్పారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది”ఆరోగ్యమే మహాభాగ్యం”అందరికీ సంపూర్ణ ఆరోగ్యం మనలక్ష్యం” అనే నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వైయస్ రాయుడు, పిహెచ్ఎన్ కె.ఆదిలక్ష్మి, సూపర్వైజర్ కె.సుధాకర్,హెల్త్ అసిస్టెంట్లు పి.నందీష్, ఎన్.వెంకట్రావు,గంగాధర్, ఏఎన్ఎం లు వరలక్ష్మి,పద్మ,జ్యోతి, ,విశాలి, అరుణ,అమృత,మునిషా, షలీమా, ఎల్ టి.శిల్ప,ఆశా కార్యకర్తలు దేవి, కుమారి,జ్యోతి,విజయ,,రామసీత,లక్ష్మి మొదలగువారు పాల్గొన్నారు.

# రేపే కొత్తపల్లి పంచాయతీ బహిరంగ వేలాలు.

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 07:--** గోకవరం మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి సంబంధించి వివిధ దుకాణాలు మార్కెట్లు రోజువారి వ్యాపారాలు తదితర పంచాయతీ ద్వారా వేలం నిర్వహించనున్నట్లు గ్రేడ్ వన్ కార్యదర్శి రమేష్ తెలిపారు. ఈ పాటలలో పాల్గొనేవారు తగిన సాల్వెన్సి సర్టిఫికెట్స్ తో ఉదయం 11 గంటలకు కార్యాలయానికి రావాలని ఆయన కోరారు.



# వారపు సంతలో చలివేంద్రం ప్రారంభించిన అడ్డతీగల ఎంపీడీవో కుమార్..



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 07:** మండల కేంద్రమైన అడ్డతీగల లో మంగళవారం వారపు సంత కావడంతో ,వేసవి కాలం నీ దృష్టిలో పెట్టుకుని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. ప్రతి గ్రామ పంచాయతీల ప్రధాన కూడలి లో చలి వెంద్రములు ఏర్పాటు చేయవలసిందిగా పంచాయతీ అభివృద్ధి అధికారుల కు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగముగా మంగళవారం వారపు సంతలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో కుమార్ తెలిపారు. మిగతా ప్రాంతాల లో రానున్న రెండు రోజులలో చలివేంద్రము లు ఏర్పాటు చేయడమగు తుందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు.

# స్వర్ణ లక్కొండ లో అభివృద్ధి పనులపై ఆకస్మిక తనిఖీలు






**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:**మండలంలోని స్వర్ణ లక్కొండ గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర ఆకస్మికంగా పర్యటించి సిబ్బంది పనితీరు, రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు.ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పైపులైన్ లీకేజీలు, ట్యాంక్ లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు ఆదేశించారు. అలాగే సచివాలయ భవన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు అంగన్వాడి సిబ్బంది మరింత కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజ దుర్గ, స్వర్ణ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పి. రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన వారికి తన వంతు సాయం అందజేసిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ. స్వప్న కుమారి...



**అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రియల్ 07:**అడ్డతీగల మండలం కోనలోవ గ్రామంలో గత ఆదివారం రాత్రి సార్ట్ సర్క్యూట్ వల్ల అ గ్రామానికి చెందిన చెవిటి.రత్నమ్మ రూలపల్లి.మార్తమ్మ ఎల్లబెల్లి.వెంకటేశులు కొమ్ముకూరి.సూర్యకాంతం కు చెందిన తాటాకు గృహాలు షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదానికి గురయ్యాయి నా విషయం తెలిసిందే, దీనితో ఆయా కుటుంబాలు కట్టు బట్టలతో వీధిన పడ్డారు .ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఈ.స్వప్న కుమారి సోమవారం రాత్రి వారికి నిత్యవసర సరుకులు,వంట సామాగ్రి, బట్టలు,దుప్పట్లు, చాపలు,4 బస్తాలబియ్యం,కూరగాయలు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల ప్రెసిడెంట్ కురుసం. రాజబాబు మండల ప్రధాన కార్యదర్శి బచ్చుల .రాజు కూటమి నాయకులైన సొసైటీ అధ్యక్షులు బి.హరిబాబు, బిజెపి ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి. సూర్య చంద్ర జిల్లా కార్యదర్శి లోత. భారతి, ఎస్సీ మోర్చా కార్యదర్శి అర్జున్ శ్రావణ్ కుమార్ ఇంకా అధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనరు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు పునరుద్ధరించాలి

* కాంగ్రెస్ అఖిల పక్ష సమావేశంలో నాయకుల డిమాండ్




**రాజమహేంద్రవరం పెన్, పవర్, ఏప్రిల్ 7:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను కాలరాసేలా దేశంలో పాలన సాగుతోందని పలు రాజకీయ పార్టీలు, క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, ప్రజా సంఘాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన స్థానిక ఎపి పేపర్ మిల్లు వద్ద కృష్ణసాయి కళ్యాణ మండపంలో మంగళవారం అఖిల పక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ రాజమండ్రి పార్లమెంట్ కో ఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకుడు టి.మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, చాంబర్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ జైన్, కెకె సంజీవరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు దేశిరెడ్డి బలరామ నాయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తాళ్లూరి విజయకుమార్ సిపిఐ, సిపిఎం, ఆమ్ ఆద్మీ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్ సమీక్ష చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రకారం ఎవరూ ఏ మతాన్నైనా అనుసరించే హక్కు ఉందని, మతం ప్రకారం రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం దారుణమని తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్‌లో దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు కల్పించేలా చర్చించి రాజ్యాంగాన్ని సవరణ చేయాలని డిమాండ్ చేసారు. దేశవ్యాప్తంగా ఈ సమస్య పై పోరాటం చేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేందుకు ఎవరికి అధికారం లేదన్నారు. మతం మారితే రిజర్వేషన్లు కోల్పోవాలనే నిర్ణయం పెద్ద కుట్ర అని అభివర్ణించారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేయలని డిమాండ్ చేసారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు పునరుద్ధరించే వరకు అఖిల పక్ష కమిటీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కూడా సమావేశంలో తీర్మానం చేసారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడయార్, బెజవాడ రంగారావు, వివిధ పక్షాల నాయకులు పవన్, కొండలరావు, కూండ్రపు రాంబాబు, పూర్ణిమారాజ్, సింధియా రాణి, శ్రీనివాస్, యాళ్ల వీరభద్రరావు, నిల్లా వీర్రాజు, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం, నల్లా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ దాడి అమానుషం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఏప్రిల్ 7:** ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై జరిగిన దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడారు. రాష్ట్ర రాజధాని అమరావతికి కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించడాన్ని జీర్ణించుకోలేక వైసీపీ కుట్రలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో వైసీపీ చర్యలను బహిర్గతం చేస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ప్రచురిస్తున్న కథనాలు, వీకెండ్ కామెంట్స్‌ను తట్టుకోలేక ఆ కార్యాలయంపై దాడి జరిపించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వ కాలంలో జరిగిన అరాచకాలు, అకృత్యాలను వెలుగులోకి తీసుకురావడంలో, మాజీ ముఖ్యమంత్రి జగన్ చేసిన అన్యాయాలను ప్రజలకు తెలియజేయడంలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ముఖ్య పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు.

అమరావతి అంశంలో ప్రజలను గందరగోళానికి గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటిని బట్టబయలు చేస్తూ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడిని కూటమి ప్రభుత్వం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్పష్టం చేశారు

## ఎమ్మెల్యే పరామర్శ



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఏప్రిల్ 7 ;** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవసత్తు మరణించిన మడకం సంతోష్, పందు సందీప్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం తాటి రామన్న గూడెం గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చే ఇలాంటి దుర్ఘటనలు అత్యంత బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తానని అన్నారు. పరామర్శించిన వారిలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జీలుగుమిల్లి సొసైటీ చైర్పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మీనారాయణ, బండారు అనిల్, కుంజా రమేష్ తదితరులు ఉన్నారు.

## నగర పారిశుద్ధ్యాన్ని ,పూడికతీత పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి



కమిషనర్ రాహుల్ మీనా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,ఏప్రిల్ 6:** నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కాలువల పూడికతీత పనులను వేగంగా పూర్తి చేయాలని కమిషనర్ రాహుల్ మీనా ఆదేశించారు. నగరపాలక సంస్థ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పబ్లిక్ హెల్త్ అధికారులు, సిబ్బందితో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి ఉద్యోగి విధిగా రిజిస్టర్లు మెయింటెయిన్ చేయాలని, రోజువారీ పనులు నమోదు చేయలన్నారు. చాలచోట్ల చెత్త సేకరణ జరగడం లేదని, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి అందించేలా ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. డీసిల్టేషన్ పనులకు ఏప్రిల్, మే నెలలు కీలకమని, వేసవి ముగిసేకల్లా మేజర్, మైనర్ డ్రెయిన్లలో పూర్తిగా పూడికను తొలగించాలని ఆదేశించారు. ప్రధానంగా చోక్ పాయింట్లు, కల్వర్టులు, మ్యాన్ హోల్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాలు కురిసే సమయంలో ప్రధాన కాలువల్లో వర్షపు నీరు సజావుగా ప్రవహించే విధంగా ఏర్పాట్లను చేయాల న్నారు. దోమలు వ్యాప్తిచెందకుండా యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్, స్ప్రేయింగ్ ప్రతిరోజు జరగాలన్నారు. ప్రధాన రహదారుల వెంబడి చెత్త కనిపించకూడదన్నారు. నిర్మాణాలు జరుగుతున్న చోట కచ్చితంగా గ్రీన్ మ్యాట్ లు ఏర్పాటు చేసుకునేలా యజమానులకు చెప్పాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ల క్లీనింగ్ రోజూ జరగాలని, టాయిలెట్ల వద్ద సైన్ బోర్డులు తప్పనిసరిగా ఉండాలని, సిబ్బంది విధిగా అప్రాన్ లు ధరించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ పనులు చేపట్టవలసిన ఆవశ్యకత ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. 2024-25 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులలో నగరం అత్యుత్తమ పనితీరు కనబరిచిందని, ఈసారి మరింత మెరుగైన ర్యాంకు సాధించేలా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, ఎంహెచ్ఓ వినూత్న, శానిటరీ సూపర్ వైజర్లు, ఇన్స్ పెక్టర్లు, సచివాలయ శానిటరీ సెక్రటరీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నగరం లో మే నెల 30 ,31 జూన్ 1 తేదీల్లో అంతర్జాతీయ డ్రాగన్ బోట్ లీగ్ పోటీలు

ఐడిబిఎల్ పోటీల లోగో, జెర్సీలు ఆవిష్కరించిన ఎంపీ , ఎమ్మెల్యే




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఏప్రిల్ 7:** రాష్ట్రంలో సాంస్కృతిక, ఆధ్యాత్మిక రాజధానిగా వెలుగొందుతున్న రాజమహేంద్రవరం నగరం అంతర్జాతీయ క్రీడా వేదికగా మారనున్నది. అంతర్జాతీయ డ్రాగన్ బోటు లీగ్ పోటీలు 2026 పోటీలు వచ్చే నెల 30, 31 జూన్ 1 తేదీన గోదావరి నదిలో కోటిలింగాలరేవులో అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఈ పోటీలు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ, జాతీయ, అంతర్జాతీయ క్రీడా సంస్థలతో పాటు, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల క్రీడ మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్నాయి. ఈ పోటీలకు సంబంధించిన ఐడిబిఐ లోగో, జెర్సీలను స్థానిక మంజీరా హోటల్లో రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు , రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జిల్లా స్పోర్ట్స్ అధికారి శేషగిరిరావు తదితరులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక నగరంగా ఉన్న రాజమహేంద్రవరం ఇకనుంచి జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదిక నిలవడం నగర ఖ్యాతి పెరిగింద న్నారు. బృంద క్రీడాకారులతో కూడిన విజయపందంలో బోట్ నడిపించడంలో క్రీడాకారుల లయ , ఏకాగ్రత క్రీడా స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. అదే స్ఫూర్తితో తనతో పాటు ప్రధాని మోడీ, కేంద్ర రాష్ట్ర క్రీడా మంత్రుల, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ప్రజా ప్రతినిధుల వరకు బృందంగా నగరాన్నీ క్రీడా హబ్ గా అభివృద్ధి చేసేందుకు కలిసి పని చేస్తున్నా మన్నారు. ఒకటి ,రెండు దశలల్లో రూ 54 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ స్టేడియాల నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. మూడవ దశ రూ.14 కోట్ల రూపాయల నిధులు కుడా మంజూరవుతున్నట్లు తెలిపారు.దేశ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ప్రధాని మోడీ దేశంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అకాడమీ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, రాజమండ్రి నగరంలో అంతర్జాతీయ డ్రాగన్ బోటు లీగ్ పోటీలు నిర్వహించడం చారిత్రాత్మక మన్నారు. క్రీడల అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా రాజమహేంద్ర వరంలో అంతర్జాతీయ స్థాయిలో డ్రాగన్ బోట్ పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ పోటీలకు 25 దేశాల నుంచి 3,000 మంది క్రీడాకారులు జాతీయ,అంతర్జాతీయ, స్థానిక క్రీడాకారులు పాల్గొంటా రన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఈ వాటర్ క్రీడా పోటీలు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా ఆంధ్రప్రదేశ్ లో రాజమహేంద్రవరం నగరానికి రావడం వెనుక ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ల శ్రద్ధ ముఖ్యమన్నారు. ఖేల్ ఇండియా పథకంలో భాగంగా రూ.54 కోట్ల రూపాయలతో మల్టీపర్పస్ స్టేడియం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గోదావరి జిల్లాల ప్రజల ఆతిథ్యం చూపించాలని అన్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ, ఎన్నికల ముందు క్రీడా హబ్ గా రాజమహేంద్రవరాన్ని తీర్చిదిద్దుతానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరీ , ఇతర ప్రజాప్రతినిధుల , అధికారుల సహాయ, సహకారాలతో క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇందులో భాగంగా గత సంవత్సరం జాతీయ స్థాయిలో బ్యాడ్మింటన్ పోటీలు విజయవంతంగా నిర్వహించామని, రూ .28 కోట్ల రూపాయలతో రెండు దశల్లో మల్టీపర్పస్ స్టేడియం ఏర్పాటు చేయడంలో కలిసి పని చేస్తున్నామని చెప్పారు. మూడవ దశ రూ.14 కోట్ల రూపాయల నిధులు కుడా మంజూరవుతున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో డ్రాగన్ బోట్ లీగ్ పోటీలు నిర్వహించడం నగరానికి గర్వకారణమన్నారు.

పర్యాటక హబ్ పరంగా కూడా పనులు చేపట్టామని అందులో భాగంగా గోదావరి రివర్ ఫ్రంట్ పనులు రూ 22 కోట్ల తో జరుగుతున్నాయన్నారు.గతంలో వైసిపి వారు ఉత్తిత్తి ప్రచార, ఆర్భాటాలకే పరిమితమయ్యారని, తమ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ పోటీలు ద్వారా నగరం బ్రాండ్ ఇమేజ్ మరోసారి నిరూపితమయిదన్నారు. ఈ పోటీలలో 25 దేశాల నుంచి 1200అంతర్జాతీయ క్రీడాకారులు హాజరవుతారని వారందరికీ గొప్ప ఆతిద్యం ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, గోదావరి నది అందాలను, పర్యాటకులను అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షించే విధంగా జరుగునున్న ఈ పోటీలను విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. క్రీడలు అభివృద్ధికి సుమారు రూ .54 కోట్లతో మల్టీపర్పస్ స్టేడియం నిర్మాణంకు కృషి చేసిన ప్రజాప్రతినిధులను అభినందించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దేశంలో 25 శాతం పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గోదావరి జిల్లాలో పర్యాటకం, ఆతిధ్యరంగం అగ్ర తాంబూలంగా నిలుస్తాయని ఈ రంగాల్లో ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆ క్రమంలో అంతర్జాతీయ డ్రాగన్ బోటు లీగ్ పోటీలు జరగడం గోదావరి జిల్లాల పర్యాటక ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి శేషగిరిరావు సాప్ డైరెక్టర్లు జగదీశ్వరి, బుచ్చిరాజు, రవీంద్ర, కార్పొరేషన్ల చైర్మన్లు ,డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


## రాజవోలు గ్రామంలో జలధార కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఏప్రిల్ 7 :** ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకోవడమే జలధార ముఖ్య ఉద్దేశమని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆన్నారు. రాజవోలు గ్రామంలో జలధార పదకం లో భాగంగా చెరువు వద్ద చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత అని, కూటమి ప్రభుత్వం ఏప్రిల్ 6 తేదీ నుండి జూలై 14 వరకు వంద రోజులపాటు జలధార కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. నియోజకవర్గంలోని సాగునీటి చెరువుల మరమ్మత్తులు చేయడం, నీటి సామర్థ్యం పెంచేందుకు పూడిక తీయడం, కాలువలు శుభ్రం చేయడం, వర్షపు నీరు చెరువులోకి మళ్లించడం వంటి కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. చెరువుగట్టుపై మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామని, వీటన్నిటి ద్వారా భూగర్భ జలాలు సామర్థ్యాన్ని పెంపుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షుడు మచ్చేటి ప్రసాద్, ఎం.పీ.డీ.వో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, నిమ్మలపూడి రామకృష్ణ, వల్లూరి చెంచురాజు, మామిడిశెట్టి సువర్ణ కుమారి, ఏ.పీ.వో అన్నపూర్ణ, వల్లూరి శ్రీరామ్ చౌదరి, గాలి వెంకటేశ్వ రరావు, ముత్యాల రామారావు, తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ కార్యకర్తలతో వడ్డి రఘురామ్ కాఫీ విత్ క్యాడర్





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 07.** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు "కాఫీ విత్ క్యాడర్" కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని 1వ వార్డు, 5వ వార్డులలో వార్డు ఇంచార్జిలు కొర్రపాటి వెంకటేశ్వరరావు, కాకర్ల శ్రీనివాస్ ల నివాసాల వద్ద ఆయా వార్డులకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలతో కాఫీ తాగుతూ సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితుల గురించి పార్టీ క్యాడర్ తో చర్చించారు. తీసుకోవలసిన కార్యాచరణ తదితర అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు విసుగుచెందారని అన్నారు. ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కి కాలయాపన చేస్తున్నారని గత మన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పనితీరు ప్రస్తుత పనితీరు మధ్య వ్యత్యాసం పూర్తిగా ప్రజలకు అర్థమయ్యిందన్నారు. మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని అందుకు ఇప్పుడు బాధపడుతున్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్ళీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పట్టం కడతారని, వైసీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉంటాయన్నారు. అందుకే ఇప్పటి నుండే కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. వారికి ఎటువంటి అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మానుకొండ శ్రీను, యల్లా దిలీప్, గొల్ల మనిరాజ్. బోగడపాటి సతీష్, దుర్గ ప్రసాద్, సతీష్. శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు పూర్తి సహకారం అందిస్తాం :ఎమ్మెల్యే బొలిశెట్టి.





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 07.** కూటమి ప్రభుత్వం రైతులకు పూర్తి సహకారం అందిస్తుందని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం గ్రామీణ మండలం, అప్పారావుపేట గ్రామంలో మంగళవారం, కృషి అమృత భారత్ ఎఫ్. పి. సి.లిమిటెడ్ ఆధ్వర్యంలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. పండించిన ధాన్యం ఎక్కడ అమ్ముకోవాలో, ఏ మిల్లుకు వెళ్లాలో, డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు పూర్తి సహకారం అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమర్థవంతంగా పనిచేసి, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారన్నారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో సొమ్ము రైతు ఖాతాలో జమఅవుతుందన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించడంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి అంతరాయాలు లేకుండా రైతులకు మేలు చేస్తున్న జేసీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధికారులు తమ విధులను సమర్థంగా నిర్వహిస్తేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందని అన్నారు.

పండించిన ధాన్యం రైస్ మిల్లులకు చేరిన వెంటనే, సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారని, గత రెండేళ్లుగా రైతులు, అధికారులు కలిసి పనిచేయడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.రవాణా ఖర్చుల విషయంలో కూడా ప్రభుత్వం సహాయం చేస్తోందని, ఇప్పటికే నియోజకవర్గానికి సుమారు రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ద్వారా ధాన్యం అమ్మకానికి క్వింటాల్‌కు రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు లాభం పొందే అవకాశం ఉందని తెలిపారు.రైతులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, జేసీ ఫోన్ నంబర్ కంట్రోల్ రూమ్ నంబర్ ద్వారా ఎలాంటి సమస్యలైనా వెంటనే తెలియజేయాలని సూచించారు.

ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తోందని, రైతులు, రైస్ మిల్లర్లు కలిసి సహకరిస్తే సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సహకరిస్తున్న రైస్ మిల్లర్ల అసోసియేషన్ కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, బిజెపి సమన్వయకర్త ఈతకోట తాతాజీ, కృషి అమృత భారత్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు , బిజెపి నాయకుడు కొండపల్లి నగేష్, ప్రభుత్వఅధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞానానికి అండగా నిలుద్దాం - ఆరోగ్యం కోసం పనిచేద్దాం





కొత్తపల్లి పీహెచ్సీ డాక్టర్ నిఖిత.

**గోకవరం పెన్ పవర్ ఏప్రియల్ 07:-** ప్రతి ఒక్కరూ విజ్ఞానానికి అండగా ఉండి తమ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆ విధంగా పనిచేయాలని గోకవరం మండలం జి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ నిఖిత పిలుపునిచ్చారు. జి. కొత్తపల్లి గ్రామమునందు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం జి. కొత్తపల్లి లో వైద్యాధికారి డా. నిఖిత ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సంవత్సరము నినాదం విజ్ఞానానికి అండగా నిలుద్దాం -ఆరోగ్యం కోసం కలసి పనిచేద్దాం అని వైద్య సిబ్బంది తెలియజేస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతీ పౌరుడు మంచి ఆరోగ్య అలవాట్ల తోనే తమ తమ ఆరోగ్యలను చక్కదిద్దు కోవాలని షుగర్, బి.పి. కాన్సర్ వంటి వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే సరైన వ్యాయామం, సరైన ఆహారపు అలవాట్లు కలిగియుండాలన్నారు. మరియు ఈ రోజు కార్యక్రమం లో సి. హెచ్. సి దంత వైద్యులు డా. కె. మధు, టి . బి సూపర్ వైజర్ ఏస్.టి.ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దంత పరిశు భ్రత కూడా తప్పని సరి అని పుగాకు, చుట్ట, ఖయిని, తశీబాకు సిగరెట్ లు వాటివలన క్యాన్సర్ వస్తుందని వాటి వినియోగం వద్దని ఆరోగ్యం పట్ల శ్రద్ధ కలిగి యుండాలన్నారు. టి.బి. సూపర్ వైజర్ త్వరలో హ్యాండ్ హోల్డ్ ఎక్సరే మీషీన్ ద్వారా వలనరబుల్ మరియు అనుమానిత కేసులకందరికి టి. బి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. టి. బి బారినపడకుండా అనుమానిత లక్షణాలు వున్నవారు విధిగా కళ్లే పరీక్షలు చేసుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల అందరూ శ్రద్ధకలిగి యుండా లన్నారు.ఈ రోజు కార్యక్రమం లో హెచ్. వి. రాజేశ్వరి, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ.ఎన్.ఎమ్. లు,ఆశాలు పాల్గొన్నారు

## అడ్డతీగలలో 100 రోజుల 'నీటి భద్రత' ప్రత్యేక డ్రైవ్ ...



**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 07:**అడ్డతీగల మండలంలో నీటి సంరక్షణకు కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అడ్డతీగల ఎంపీడీవో కుమార్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు 100 రోజులపాటు "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అస్తవ్యస్త వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో నీటి వనరుల గుర్తింపు, మైక్రో ఇరిగేషన్ ప్రోత్సాహం, చెక్‌డ్యామ్‌లు--ఫార్మ్‌పాండ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టనున్నారు. ప్రజల భాగస్వామ్యంతో వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు, చెరువుల అనుసంధానం, పచ్చదనం విస్తరణతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నీటి వినియోగదారుల సంఘాలు చురుకుగా పాల్గొనాలని ఎంపిడిఓ కుమార్ సూచించారు.

## శ్రీ కృష్ణదేవరాయ సేవాసంఘం వారి ఆధ్వర్యంలో చలివేంద్రము ప్రారంభం..






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 07:** శ్రీ కృష్ణ దేవరాయ సేవాసంఘ గౌరవ అధ్యక్షులు శ్రీ నంద్యాల కృష్ణమూర్తి మంగళవారం నాడు శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ ఓవర్ బ్రిడ్జ్ సెంటర్ నందు కాపు సంఘసభ్యులు అందరి తో కలిసి చలివేంద్రంను ప్రారంభించారు.

నిత్యం ప్రజలు రాక పోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో సుమారు 18 సంవత్సరములు నుండి చల్లని ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ను శ్రీ కృష్ణదేవరాయ సేవా సంఘం వారు ప్రతి సంవత్సరం అందించడం జరుగుచున్నది అన్నారు. గౌరవ నంద్యాల కృష్ణమూర్తి మాట్లాడుతు వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు ఈ చలివేంద్రమును ప్రతి సంవత్సరం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని చెప్పారు. చల్లని తాటిఆకుల పాకలో, పరిశుభ్రమైన వాతావరణంలో మంచినీరు అందరికీ అందించడం జరుగుతుంది అని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అని ఆకాంక్షించారు. సేవాసంఘ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు ఆధ్వర్యములో భారతీయ జనతా పార్టీ నాయకులు నరిసే సోమేశ్వర రావు పాల్గొని మంచి సేవా కార్యక్రమాలు చేస్తున్న సేవాసంఘ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు ఆకుల శ్రీనివాసరావు, గార్లపాటి వీరకుమార్, గంథం రాజశేఖర్, రాకుర్తి సత్యనారాయణ, పాలూరి విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, బాకా వెంకటేశ్వరరావు, ఆకన నరసింహమూర్తి, జంగా రామ్ రాయ్, మేడిశెట్టి శ్రీనివాస్, ఆచంట వెంకటకోటేష్, నిమ్మల వినాయకరావు, పాయల రాజశేఖర్, ఆదూరి కాళీకృష్ణ, పిల్లా నరసింహారావు, సిరంగుల నరసింహమూర్తి, పప్పొప్పుల కుమారస్వామి, మండశ్రీనివాస్, బేతు కళ్యాణకుమార్, రాట్నాల సత్యనారాయణ, ఆవుల శ్రీనివాస్, పెద్దిరెడ్డి అంజిబాబు తదితరులు పాల్గొన్నారు..

## ద్వారకాతిరుమల పుణ్యక్షేత్ర బోర్డు సభ్యులుగా హోతా రాజా.



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 7.** కలియుగ దైవంగా పేరుగాంచిన ద్వారకా తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పుణ్యక్షేత్ర ట్రస్ట్ బోర్డు సభ్యులుగా హోతా వీరభద్రం(రాజా) ఎంపికయ్యారు. మండలంలోని హుకుంపేట గ్రామానికి చెందిన రాజా ప్రముఖ టిడిపి నాయకులు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్నారు. అంతేగాక సంఘ సేవకుడు, ఆధ్యాత్మికవేత్త, స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజుకు అత్యంత సన్నిహితులు. అయితే తాజాగా ఎంపిక చేసిన ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డు కమిటీలో రాజా ను ఎంపిక చేశారు. అత్యంత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన ఈ ద్వారకా తిరుమల ట్రస్ట్ కు రాజా ను ఎంపిక చేయడం సమంజసమేనని చెబుతూ ఇటువంటి నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యేను పలువురు అభినందిస్తున్నారు. రాజా బోర్డు సభ్యులుగా ఎంపిక కావడం పట్ల మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో "తోటపంటలపై రైతు--శాస్త్రవేత్తల చర్చా సమావేశం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. ఏప్రిల్ 07.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వెంకటరామన్నగూడెం కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె)లో "తోటపంటలపై రైతు--శాస్త్రవేత్తల చర్చా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం మరియు ఐసీఏఆర్--అటారి హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించాయి.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. కె. ధనుంజయరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, ప్రారంభోపన్యాసం చేస్తూ, కోకో, జీడి మామిడి, మామిడి, కొబ్బరి, ఆయిల్ ఫామ్ పంటలు సాగు చేస్తున్న రైతులు, అంతర్ పంటలపై దృష్టి పెట్టి అధిక ఆదాయం సంపాదించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఉద్యాన రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున ఆయా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులను సూచించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన అనేక సందేహాలకు ఉపకులపతి జవాబులు ఇచ్చారు. గత వారంలో న్యూఢిల్లీ , కృషి భవన్ లో కోకో – జీడి పంటల సాగు, ఎగుమతుల పై జరిగిన సమావేశం వివరాలు రైతులకు తెలియజేసి, అంతర్జాతీయ స్థాయిలో ఉద్యాన పంటలకున్న మార్కెట్ అవకాశాల గురించి , మన ప్రభుత్వ ప్రోత్సాహాల గురించి తెలియజేశారు. కోకో, ఆయిల్ పామ్ రైతుల కోసం యాజమాన్య పద్ధతులు, సాగులో మెళుకవలపై వెంకట్రామన్న గూడెం, కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) శాస్త్రవేత్తలు తెలుగులో రూపొందించిన కరపత్రాలను ఉపకులపతి ఆవిష్కరించినారు.

డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు డా. జి. రామానందం మరియు విస్తరణ సంచాలకులు డా. సీఎహ్. రూత్, ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కొవ్వూరు పరిశోధన కేంద్రం అధిపతి మరియు ఎడిఆర్ డా. డి. వెంకట స్వామి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్స్ దుర్గేష్ ( తూర్పుగోదావరి), జివి. ప్రసాద్ (కోనసీమ) పాల్గొన్నారు.

తదనంతరం జరిగిన సాంకేతిక సలహా సమావేశాల్లో ఆధునిక ఉత్పత్తి సాంకేతికతలు మరియు మెరుగైన రకాలునాణ్యమైన దిగుబడుల ప్రాధాన్యత ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటల సాగు (కోకో, కొబ్బరి మొదలైనవి) మల్టీ స్టోరీడ్ క్రాపింగ్ విధానాలు డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి పంటల్లో ఫ్రూట్ ఫ్లై నియంత్రణ ఆయిల్ పామ్‌లో కీటకాల సమస్యలు మరియు నివారణ చర్యలు కోకో పంటకు పెరుగుతున్న డిమాండ్ మరియు ప్రాముఖ్యత ను గురించి రైతులు శాస్త్రవేత్తలు తో చర్చించారు. పంట తెగుళ్ల నివారణ కొరకు డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం రూపొందించిన బయో ఏజెంట్స్, ద్రవ రూప బయో జీవ ఎరువులను సరఫరా చేయాలని రైతులు కోరారు.

అంతేకాక రైతులు తమ సమస్యలను నేరుగా శాస్త్రవేత్తలతో పంచుకుని, ఆయా ప్రదేశానికి అనుగుణంగా సాంకేతిక సలహాలు పొందారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ ం కోకో సమ్మిళిత సాగు ద్వారా అధిక లాభాలు సాధ్యమని నిపుణులు వివరించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్తలు డా. టి. సుశీల, డా. పి. అశోక్, డా. ఎన్.బి.వి. చలపతి రావు, డా. కె. రాజేంద్ర ప్రసాద్, డా. వి. రమణ, డా. వి. శివకుమార్, డా. ఈ. కరుణ శ్రీ మరియు కెవికె శాస్త్రవేత్తలు డా. రేఖ, డా. ప్రసాద్ రెడ్డి, డా. అర్చన సాంకేతిక నిపుణులుగా పాల్గొని విలువైన సూచనలు అందించారు. కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ డా. సిహెచ్. కిరణ్ కుమార్ వందన సమర్పణ చేసారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, శాస్త్రవేత్తలు మరియు కృషి విజ్ఞాన కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగలలో 100 రోజుల 'నీటి భద్రత' ప్రత్యేక డ్రైవ్ ...



**అడ్డతీగల ,పెన్ పవర్, ఏప్రియల్ 07:**అడ్డతీగల మండలంలో నీటి సంరక్షణకు కీలక అడుగు పడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అడ్డతీగల ఎంపీడీవో కుమార్ అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 6 నుంచి జూలై 14 వరకు 100 రోజులపాటు "నీటి భద్రత -- సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో అత్యవసర సమావేశం నిర్వహించారు.

అస్తవ్యస్త వర్షపాతం, భూగర్భ జలాల తగ్గుదల నేపథ్యంలో నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో నీటి వనరుల గుర్తింపు, మైక్రో ఇరిగేషన్ ప్రోత్సాహం, చెక్‌డ్యామ్‌లు--ఫార్మ్‌పాండ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టనున్నారు. ప్రజల భాగస్వామ్యంతో వర్షపు నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల పెంపు, చెరువుల అనుసంధానం, పచ్చదనం విస్తరణతో పాటు పంటల ఉత్పత్తి పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నీటి వినియోగదారుల సంఘాలు చురుకుగా పాల్గొనాలని ఎంపిడిఓ కుమార్ సూచించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ఆత్రేయపురంలో రూ.2.85 కోట్ల విద్యుత్ పనులకు శ్రీకారం

- మండలంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రిల్ 7:**ఆత్రేయపురం మండలంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. రూ.2.85 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.

ఆదివారం పెరవరం ఎటిగట్టు, సబ్ స్టేషన్ పరిసరాల్లో జరిగిన కార్యక్రమంలో భాగంగా బొమ్మూరు 220 కెవి సబ్ స్టేషన్ నుండి గోదావరి మీదుగా వచ్చే పాత టవర్ లైన్ల స్థానంలో రూ.50 లక్షలతో కొత్త పాంథర్ కండక్టర్ ఏర్పాటు చేశారు. ఈ లైన్ పాతబడిన కారణంగా తరచూ తెగిపోవడం వల్ల నెలల తరబడి మరమ్మత్తులు ఆలస్యమయ్యేవని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం పెరవరం సబ్ స్టేషన్ వద్ద రూ.2.35 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 11 కెవి లైన్, ట్రాన్స్‌ఫార్మర్లు, 11 కెవి బ్రేకర్‌ను ప్రారంభించారు. దీంతో పులిదిండి, వద్దిపర్రు, వెలిచేరు గ్రామాలకు 24 గంటల మూడు దశల విద్యుత్ సరఫరా అందనుంది.

ఈ ఆధునీకరణ పనుల వల్ల లో వోల్టేజ్ సమస్యలు తగ్గి, రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులకు ఉపశమనం కలగనుంది. వరదల సమయంలో కూడా విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు.ఇక చెట్ల కారణంగా తరచూ ఏర్పడే విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు కవర్డ్ కండక్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో నాలుగైదు సంవత్సరాల పాటు ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేయడమే లక్ష్యంగా =ఆూ ఆర్ డి ఎస్ ఎస్ పథకం కింద విస్తృతంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సోలార్ రూఫ్‌టాప్ పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు, కంఠం శెట్టి శ్రీనివాస్, ముళ్ళపూడి భాస్కరరావు, చిటికెన సత్యనారాయణ, పేర్చర్ల పుల్లం రాజు వర్మ,విద్యుత్ శాఖ అధికారులు, మండల, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో 2026--27 బడ్జెట్ అవుట్‌రీచ్ పై సమావేశం



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 7:** స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట నియోజకవర్గంలో 2026--27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌పై అవుట్‌రీచ్ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్ వివి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు.

ఈసందర్భంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన వార్షిక బడ్జెట్‌పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల కింద

తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0, స్త్రీ శక్తి, ఆటో డ్రైవర్ సేవ పథకాలకు సంబంధించిన నిధుల కేటాయింపు మరియు అమలు విధానాలపై వివరించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గానికి వివిధ ప్రభుత్వ శాఖల వారీగా మొత్తం రూ.468 కోట్లు కేటాయించబడినట్లు తెలిపారు. ఇందులో పంచాయతీరాజ్, వైద్య, విద్య, శిశు సంక్షేమ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య, వ్యవసాయ శాఖలు తదితర విభాగాలు ఉన్నాయి. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంగా కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎన్.వి.వి. సత్యనారాయణ, పోలవరం, పుష్కర, ఏలేరు ఈఈలు పి.రాజేశ్వరరావు, డి. శ్రీనివాసరావులు, శేషగిరిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్, నాలుగు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, సీవీఏపీ బృందం పాల్గొన్నారు.

## శలపాకలో తాగునీటి ట్యాంక్ పరిశీలన

- బ్లీచింగ్ అవసరం గుర్తింపు



**కాజులూరు, పెన్ పవర్,ఏప్రిల్ 7:**మండల పరిధిలోని శలపాక గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి. డేవిడ్ మంగళవారం గ్రామంలోని కులాయి తాగునీటి ట్యాంక్‌ను పరిశీలించారు.పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బందితో కలిసి రక్షిత మంచినీటి సరఫరా ట్యాంక్‌ను పరిశీలించిన ఆయన, ట్యాంక్‌కు బ్లీచింగ్ అవసరం ఉందని గుర్తించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

## ఆవ భూముల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన తహసిల్దార్..




- పంటను బయటకు తీసుకుని వెళితే చట్టపరమైన చర్యలు తప్పవు..
- ఎక్కడెక్కడ పంట పండిస్తున్నారు అన్నదానిపై తాసిల్దార్ సర్వే..

**కోరుకొండ, పెన్ పవర్, ఏప్రిల్ 7:** ఆవ భూములు వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన తహసిల్దార్ పంట ఎక్కడ పండిస్తున్నారు అన్నదానిపై సర్వే చేస్తున్న అధికారులు. కాపవరం మరియు బూరుగుపూడి ఆవ భూములు అక్రమ మించిన వారిపై చర్యలు తప్పవు 361.425 సెంటీమీటర్ల భూమి ప్రభుత్వం వారి స్వాధీనంలో ఉందని సదరు భూమిపై పంట వేయుటకు గాని ఉన్న పంటను తీసుకుని పోవుటకు గాని చట్టరీత్య నేరము కావున అతిక్రమించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోబడునని తాసిల్దారు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

03

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

కోర్టు పబ్లికేషన్ యాడ్స్

కేవలం

యాడ్ 500/-

'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దీర్ఘకాలిక వ్యాధుల పై అవగాహన




**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్, 7**గండేపల్లి మండలం సూరంపాలెం: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ హెల్త్ డే) సందర్భంగా మంగళవారం ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కాకినాడ వారి సహకారంతో దీర్ఘకాలిక వ్యాధుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిప్యూటీ ప్రో-చాన్సలర్ డా. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్, కాకినాడకు చెందిన కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డా. వి. ఆర్. ఆర్. వసంత కుమార్ (ఎండి) విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, శరీరంలోని బయోలాజికల్ క్లాక్ (సర్కేడియన్ రిథమ్)ను సక్రమంగా నిర్వహించడం మరియు సహజమైన రోజువారీ చక్రాలను అనుసరించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఆధునిక జీవనశైలిలో వచ్చిన మార్పులు ఈ అంతర్గత "అలారం వ్యవస్థ"ను ఎలా దెబ్బతీసి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయో ఆయన స్పష్టం చేశారు. విద్యార్థులు అడిగిన వివిధ సందేహాలకు చక్కటి సూచనలు సలహాలు అందించారు.కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా ఫలవంతంగా సాగింది. ఈ సందర్భంగా డా.వసంత కుమార్ ను ఆదిత్య యాజమాన్యం తరపున దుశ్శాలువా జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ఫార్మసీ డీన్ డా. డి. సతీష్ కుమార్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారులు పీఎన్జీ వైపు మారండి జేసీ





**కాకినాడ, పెన్ పవర్ ఏప్రిల్ 07:**జిల్లాలో వినియోగదారులు, వ్యాపార సంస్థలు ఎల్‌పీజీకి బదులుగా పైపుల ద్వారా సరఫరా అయ్యే పీఎన్‌జీ (పైప్డ్ నేచురల్ గ్యాస్) వినియోగం వైపు మారాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా స్థాయి యుటిలిటీస్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు.జిల్లాలో పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్ల విస్తరణను వేగవంతం చేయాలని, ఇప్పటికే ఆరు మండలాల్లో పైప్‌లైన్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 35,042 పీఎన్‌జీ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. పిఠాపురం, పెద్దాపూరం, కాకినాడ రూరల్ ప్రాంతాల్లో పైప్‌లైన్ అనుమతులు పూర్తి దశలో ఉన్నాయని, మరిన్ని ప్రాంతాల్లో విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పీఎన్‌జీ గ్యాస్ సురక్షితమైనదిగా, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండటంతో పాటు బుకింగ్ అవసరం లేకుండా వినియోగించుకోవచ్చని చెప్పారు. వినియోగదారుల్లో అవగాహన పెంచేందుకు మున్సిపల్ కమిషనర్లు విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పీఎన్‌జీపై సబ్సిడీ ఇవ్వాలనే ఆలోచనలో ఉందని వెల్లడించారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఆర్‌ఎస్‌ఎస్ సత్యనారాయణ రాజు,ఆర్ అండ్ బీ అధికారులు, డ్వామా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు,భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ముగిసిన ఆన్ లైన్ సర్టిఫికేషన్" కోర్సు




**గండేపల్లి, పెన్ పవర్, ఏప్రిల్ ,7:**గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ లోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పవర్ కంట్రోల్ ఇన్ గ్రిడ్ -కనెక్టెడ్ రెన్యూబుల్ ఎనర్జీ సిస్టమ్స్ ఐదు రోజుల ఆన్లైన్ సర్టిఫికేషన్ కోర్సు ఘనంగా ముగిసినట్లు డిప్యూటీ ప్రో.ఛాన్సలర్.డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. గ్రిడ్-కనెక్టెడ్ సిస్టమ్ అంటే పునర్వినియోగ శక్తి వనరులు నేరుగా విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానమై పనిచేయడం,పవర్ కంట్రోల్ లేకుండా గ్రిడ్‌లో అసమతుల్యతలు ఏర్పడవచ్చు దీనిలో వోల్టేజ్ స్థిరత్వం, ఫ్రీక్వెన్సీ నియంత్రణ, పవర్ క్వాలిటీ మెరుగుదల, లోడ్ మరియు జనరేషన్ సమతుల్యత, ఉత్పత్తి చేసే పవర్ పరిమాణాన్ని నియంత్రించడం, లోడ్‌కు అనుగుణంగా శక్తి సరఫరా చేయడం, వోల్టేజ్ స్థిరత్వాన్ని నిర్వహించడం, గ్రిడ్‌లో పవర్ నష్టాలను తగ్గించడం, విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానమైన పునర్వినియోగ శక్తి వ్యవస్థలలో పవర్ కంట్రోల్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తుంది.విద్యార్థులకు ఈ అంశంపై సాంకేతిక అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో శక్తి నిర్వహణలో వారి పాత్రను బలపరచడం ప్రధాన లక్ష్యం అని డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్ గా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలకి చెందిన డా. విజయ్ ఎమ్, డా. బి.ఎస్.ఎస్.గణేష్ పార్థు, డా. పి.బాలకృష్ణ, డా. గంజి. రాముడు పాల్గొన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశోధన నిపుణులు గ్రిడ్‌కు అనుసంధానమైన పునర్వినియోగ శక్తి వ్యవస్థలలో పవర్ కంట్రోల్ యొక్క ప్రాముఖ్యతను భవిష్యత్తులో శక్తి నిర్వహణలో బలపరచడం ప్రధాన లక్ష్యం,మరియు తాజా పరిణామాలను అధ్యయనం చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం గత ఐదు రోజుల గా సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల వరకు కొనసాగింది అని ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా. ఎం. బి. శ్రీనివాస్, ప్రో. వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా. ఎస్. రమాశ్రీ, ప్రో. వైస్ ఛాన్సలర్ (ఇంజనీరింగ్ అండ్ సైన్స్) డా. ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా. జి సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా. ఐ. వీరాంజనేయులు, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మెంబర్ డా. గంజి. రాముడు మరియు వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## వెదురుపాకలో పుంతరోడ్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 7** :రాయవరం మండలం, వెదురుపాక గ్రామంలో పుంత రోడ్లను మంగళవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు పరిశీలించారు. వెదురుపాక గ్రామంలో దేవుడు కాలనీకి వెళ్ళేందుకు సరైన దారి మార్గం లేదని ఫిర్యాదులు రావటంతో ఈరోజు అధికారులతో కలసి సదరు మార్గాన్ని పరిశీలించారు. దగ్గరుండి సదరు రోడ్డును సర్వే చేయించారు. ఆక్రమణలను తొలగించి వెంటనే రోడ్డు నిర్మించవలసినదిగా అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరి చంటిరెడ్డి, వడ్డాది చిన్న కృష్ణంరాజు, సత్తి శ్రీనివాసరెడ్డి, కొవ్వూరి నాగేశ్వరరెడ్డి, తహశ్శిల్దార్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీసీసీఐ తప్పుడు నిర్ణయాలు.. ఏడాదికి రూ. 2400 కోట్ల నష్టం.. క్రికెట్ బోర్డుపై మోడీ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) నిర్వహణపై మరోసారి పెద్ద ఎత్తున చర్చ చెలరేగింది. బీసీసీఐ విధానాలపై ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ తీవ్రంగా మండిపడ్డారు. బీసీసీఐ తీసుకున్న నిర్ణయాలతో ఏడాదికి రూ.2400 కోట్ల వరకు ఈ లీగ్ కి నష్టం వాటిల్లుతోందని ఆయన చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ప్రస్తుతం లీగ్‌లో 10 టీమ్స్ ఉన్నప్పటికీ కేవలం 74 మ్యాచ్‌లతోనే టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. అసలు ఈ ఫార్మాట్ ప్రకారం ప్రతి జట్టు ఒకే ప్రత్యర్థితో రెండేసి మ్యాచ్‌లు ఆడితే లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు, ప్లే ఆఫ్స్ కలిపి మొత్తం 94 మ్యాచ్‌లు జరగాల్సి ఉందని లలిత్ మోడీ పేర్కొన్నారు.

కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ గా ఐపీఎల్ చరిత్ర నెలకొల్పింది. ఇటీవలే ఈ టోర్నీ ప్రసార హక్కులు ఏకంగా రూ.48,390 కోట్లకు అమ్ముడుపోవడంతో పాటు ఈ సీజన్‌కు ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీలు భారీ మొత్తానికి అమ్ముడైయ్యాయి. ఈ విషయంపై కూడా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మాట్లాడుతూ.. ఒక్కో మ్యాచ్‌కు మీడియా హక్కులతో భారీ ఆదాయం ఆర్జిస్తుంది.. హోంగ్రౌండ్ తో పాటు బయటి స్టేడియాల్లో కూడా మ్యాచ్‌లు జరిగే విధానం అమలు చేస్తే అదనంగా వేల కోట్లు బీసీసీఐ అకౌంట్లో చేరేవి.. ఆ ఆదాయంలో సగం ఐపీఎల్ ఫ్రాంచైజీలకు వెళ్తుంది. దాంతో టీమ్స్ వ్యాల్యూ కూడా మరింత పెరుగుతుందని లలిత్ మోడీ వెల్లడించారు.

ఇటీవల ఆర్సీబీ, రాజస్థాన్ జట్లు భారీ ధరకు అమ్ముడుపోవడం నాకు సంతోషంగా ఉంది.. కానీ టీమ్స్ కి హామీ ఇచ్చిన ఫార్మాట్‌ను అమలు చేయకపోవడం వాణిజ్య ఒప్పందానికి విరుద్ధమని లలిత్ మోడీ తెలిపారు. ఐపీఎల్ ప్రారంభమైన తొలినాళ్లలో 8 జట్లు మాత్రమే ఉండగా..

ప్రతి టీమ్ హోంగ్రౌండ్ తో పాటు ఇరత స్టేడియాల్లో ఒకే ప్రత్యర్థితో రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా ఆడుతుండేవి.. కానీ ఇప్పుడు లీగ్‌లో 10 జట్లు ఉన్నాయి. తప్పకుండా 94 మ్యాచులు జరగాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 74 మ్యాచులు మాత్రమే జరుగుతున్నాయి.. తగ్గిన 20 మ్యాచుల వలన ఒక్కో మ్యాచ్ కి వచ్చే రూ. 118 కోట్ల మీడియా రైట్స్ ఆదాయం పోతుంది.. ఫ్రాంచైజీలు కూడా రూ. 120 కోట్ల చొప్పు నష్టపోతున్నారని ఐపీఎల్ వ్యవస్థాపకుడు లలిత్ మోడీ చెప్పుకొచ్చారు.

## ఒక్క ఛాన్స్ అంటున్న సచిన్ టెండుల్కర్ కొడుకు.. వాటర్ బాయ్ డ్యూటీ ఇచ్చిన లక్నో..







**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఐదేళ్ల పాటు ముంబై ఇండియన్స్‌లో కొనసాగిన అర్జున్ టెండుల్కర్ గత ఏడాది జరిగిన వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు ట్రేడ్ అయ్యారు. రిషబ్ పంత్ నాయకత్వంలోని లక్నో జట్టు ఇప్పటి వరకు రెండు మ్యాచ్‌లు ఆడినప్పటికీ, సచిన్ కొడుకుకు ఇంకా తుది జట్టులో అవకాశం మాత్రం దక్కలేదు. ఏప్రిల్ 5వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ఎ) తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ 'వాటర్ బాయ్'గా సేవలు అందిస్తుండగా తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బౌండరీ లైన్ దగ్గర అభిమానులు తన పేరును పిలుస్తుంటే, అతడు హుందాగా తన బాధ్యతను నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది.

**అర్జున్ టెండూల్కర్ ఐపీఎల్ రికార్డులు:**

అర్జున్ టెండూల్కర్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 5 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మ్యాచ్‌లలో మొత్తం 3 వికెట్లు తీసుకున్నాడు. ఇవన్నీ ముంబై ఇండియన్స్ తరఫున ఆడినప్పుడే వచ్చాయి. 2023 సీజన్‌లో ఆయన ఐపీఎల్‌లో అరంగేట్రం చేశాడు. ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో అర్జున్ గోవా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

**వ్యక్తిగత జీవితం:**

గత నెలలో అర్జున్ టెండూల్కర్ సానియా చందోక్ను వివాహం చేసుకున్నారు. గ్రావిస్ గ్రూప్ ఛైర్మన్ రవి ఘై మనవరాలైన సానియా, టెండూల్కర్ కుటుంబానికి, ముఖ్యంగా అర్జున్ సోదరి సారాకు క్లోజ్ ఫ్రెండ్. ఈ వివాహ వేడుకకు భారత క్రికెట్ దిగ్గజాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాగా, మైదానంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న అర్జున్, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం సంతోషంగా ముందడుగు వేశారు. త్వరలోనే ఆయన లక్నో జెర్సీలో డెబ్యూ చేయాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

# గౌహతిలో భారీ వర్షం... రాజస్థాన్ రాయల్స్, ముంబై మ్యాచ్ ఆలస్యం




గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి నగరంలో సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో, బర్సపరాలోని అస్సాం క్రికెట్ అసోసియేషన్ స్టేడియాన్ని సిబ్బంది కవర్లతో పూర్తిగా కప్పి ఉంచారు.

షెడ్యూల్ ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం తగ్గుముఖం పట్టడంతో గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సూపర్ సాపర్ల సహాయంతో ఔట్‌ఫీల్డ్‌లోని నీటిని తొలగిస్తున్నారు. త్వరలోనే అంపైర్లు మైదానాన్ని పరిశీలించి టాస్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. రాత్రి 8:30 గంటల లోపు ఆట మొదలైతే ఓవర్ల కోత ఉండదని నిర్వాహకులు తెలిపారు. ఈ సీజన్‌లో గౌహతిలో రాజస్థాన్‌కు ఇది రెండో 'హోమ్' మ్యాచ్. ఇప్పటివరకు ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ గెలిచి మంచి ఊపు మీదుంది. మరోవైపు, ముంబై ఇండియన్స్ ఒక మ్యాచ్ గెలిచి, మరొకటి ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో గెలిచి తిరిగి విజయాల బాట పట్టాలని చూస్తోంది. ఈ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, రాజస్థాన్ యువ సంచలనం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ మధ్య పోరుపై అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ లో ఇప్పటికే ఒక సెంచరీ, 30 సిక్సర్లు బాదిన ఈ బీహార్ కుర్రాడు.. బుమ్రా బౌలింగ్‌ను ఎలా ఎదుర్కొంటాడో చూడాలని అందరూ భావిస్తున్నారు. అయితే, ప్రస్తుతానికి వర్షం ఈ ఆసక్తికరమైన పోరుకు అడ్డుగా నిలిచింది.

## హిట్‌మెషీన్‌ని బాగా కష్టపెట్టిన సినిమాలివా?







కొంత మంది కెరీర్‌లో ఎన్ని చేసినా కష్టతరమైనవి కొన్ని ఉంటుంటాయి. అలాంటి కష్టమైన, తనని కష్టపెట్టిన సినిమాలు ఉన్నాయట హిట్ మెషీన్ అనిల్ రావిపూడి కెరీర్‌లో. స్టార్ డైరెక్టర్ రాజమౌళి తరువాత అపజయమెరుగని డైరెక్టర్ ఎవరైనా ఉన్నారంటే అది హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మాత్రమే. –పటాస్– నుంచి దర్శకుడిగా కెరీర్ ప్రారంభించిన అనిల్ రావిపూడి ఇప్పటి వరకు తొమ్మిది సినిమాలని రూపొందించారు. ఇందులో ప్రతి సినిమా సూపర్ హిట్, బ్లాక్ బస్టర్ అనిపించుకున్నావే. ఎఫ్ 2తో సంక్రాంతి బ్లాక్ బస్టర్లకు తెరలేపిన అనిల్ రావిపూడి సరిలేరు నీకెవ్వరు, సంక్రాంతికి వస్తున్నాం, మన శంకర వరప్రసాద్ గారు– వంటి సినిమాలతో సంక్రాంతి బ్లాక్ బస్టర్లని అందించి అపజయమెరుగని దర్శకుడిగా సరికొత్త ట్రాక్ రికార్డ్‌ని సొంతం చేసుకున్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు కామెడీని జోడించి ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంలో దిట్ట అని పేరు తెచ్చుకున్న అనిల్ రావిపూడి వరుసగా ఇప్పటి వరకు 9 సినిమాలతో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిపించుకున్నారు. అయితే ఈ తొమ్మిది సినిమాల్లో అనిల్ రావిపూడిని అత్యంత కష్టంగా అనిపించిన సినిమాలు రెండు అని అట. ఈ విషయాన్ని ఓ పోడ్ కాస్ట్‌లో మాట్లాడుతూ స్వయంగా ఆయనే అంగీకరించారు. ప్రతి సినిమాకు స్ట్రగుల్ అనేది ఉంటుంది. అయితే నాకు కాంప్లీకేటెడ్‌గా అనిపించిన సినిమా –భగవంత్ కేసరి– స్క్రిప్ట్. ఇందులో ఫన్ తక్కువ.. చాలా డ్రామా ఉంటుంది. సోషల్ కంటెంట్ ఉంది. విలన్ కాన్‌ఫ్లిక్స్ అందులో మళ్లీ ఫ్లాష్ బ్యాక్. కొద్దిగా వెయిట్ ఉన్న కథ. భగవంత్ కేసరి కథలో లోడ్ ఎక్కువ ఉంటుంది. –సరిలేరు నీకెవ్వరు– కథ కూడా అంతే. ఈ రెండు కథలు బాగా లోడ్ ఎక్కువ ఉన్న కథలు. ఈ రెండు నాకు కొంచెం టఫ్ అనిపించాయి. అయితే మిగతావన్నీ లైటర్ వేన్ స్క్రిప్ట్స్ బట్ ట్రీట్మెంట్ కష్టంగా ఉంటాయి. అయితే భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు సినిమాలు కథ కష్టంగా ఉంటది ట్రీట్మెంట్ చాలా కష్టం. కానీ మిగతావి అలా కాదు. మిగత కథలు కామెడీ ప్రధానంగా సాగివి అయితే దేని కష్టం దానిదే కానీ భగవంత్ కేసరి, సరిలేరు నీకెవ్వరు చిత్రాలు మాత్రం లోడ్ ఎక్కువున్నవి కావడంతో కొంత కష్టంగా అనిపించాయి– అన్నారు.

ఈ రెండు సినిమాల్లో –భగవంత్ కేసరి– సినిమా సామాజిక అంశం నేపథ్యంలో రూపొందిన మూవీ కాగా, –సరిలేరు నీకెవ్వరు– దేశ భక్తి ప్రధానంగా రూపొందిన సినిమా. ఇందులో –భగవంత్ కేసరి– ఆధారంగా కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ –జన నాయగన్–గా రీమేక్ చేయడం తెలిసిందే. జనవరిలో రిలీజ్ కావాల్సిన ఈ మూవీ రాజకీయ వివాదం కారణంగా రిలీజ్ ఆలస్యం అవుతూ వస్తోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965